తెలుగు దినపత్రిక
# సిరి
People's Voice
వార్త పత్రిక
RNI TG TEL/ 26/A0381
16-08-2026
ఆదివారం హైదరాబాద్
సంపుటి: (volume): 1
సంచిక: (ISSUE): 189
PUBLISHED FROM HYDERABAD పేజీలు-8 వెల:రూ.4 /–

తెలుగు దినపత్రిక సిరి People's Voice
RNI:TGTEL/26/A0381
siridailynews@gmail.com
/siridailynews
@siridailynews
విలేకరులు కావలెను
ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న సిరి దినపత్రిక లో తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్ తో పాటు, అన్ని జిల్లాలోని నియోజకవర్గ కేంద్రాలకు మరియు మండలాలకు విలేకరులు కావలెను.
99897 78881, 7702344303, 9440451575



# సికింద్రాబాద్‌లోని రైల్వే నిలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- రూ. 4,060.57 కోట్ల స్థూల ఆదాయం
- 'కవచ్' వ్యవస్థతో దక్షిణ మధ్య రైల్వే అద్భుతమైన ప్రగతి సాధించింది
- ఆసిఫాబాద్ - సిర్‌పూర్ కాగజ్‌నగర్ ట్రిప్లింగ్ పూర్తి
- దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ



**హైదరాబాద్, ఆగస్టు 15 (సిరి న్యూస్):**
దక్షిణ మధ్య రైల్వే ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగావు. ఈ వేడుకల్లో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ జాతీయ జెండాను ఎగురవేసి, ఆర్.పి.ఎఫ్ బృందంచే జాతీయ గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ శ్రీ సత్య ప్రకాష్, ఇన్‌స్పెక్టర్ జనరల్ కమ్ ప్రిన్సిపల్ చీఫ్ సెక్యూరిటీ కమిషనర్ శ్రీమతి అరోమా సింగ్ ఠాకూర్, సీనియర్ రైల్వే అధికారులు, సిబ్బంది, కుటుంబ సభ్యులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రైల్వే విద్యా సంస్థల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, ఆర్‌పీఎఫ్ కమాండో షో మరియు డాగ్ షో ఎంతగానో మిగతా 2 లో..

# సన్నబియ్యంతో సామాజిక భద్రత!

- 3.48 కోట్ల ప్రజలకు లబ్ధి !
- ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి
- రాష్ట్రంలో 3.48 కోట్ల కుటుంబాలకు సన్న బియ్యంతో సామాజిక భద్రత
- ఏకకాలంలో రూ. 21 వేల కోట్ల రుణమాఫీతో అప్పులు లేని రైతులను అందించాం
- గత బీఆర్ఎస్ పాలనపై అసెంబ్లీ వేదికగా కేసీఆర్ చర్చకు రావాలి
- త్వరలోనే వివిధ శాఖల్లో మరిన్ని జాబ్ నోటిఫికేషన్లు
- ఇప్పటివరకు 70 వేల ఉద్యోగాలు ఇచ్చాం.. విద్యార్థులు మోసపోవద్దు
- కేసీఆర్ పదేళ్లలో రూ. 8.11 లక్షల కోట్ల అప్పులు చేశారు
- సంగారెడ్డి స్వాతంత్ర్య దినోత్సవ సభలో 1.05 కోట్ల స్మార్ట్ రేషన్ కార్డులు ప్రారంభం



**సంగారెడ్డి, సిరి న్యూస్:**
ఇందిరమ్మ రాజ్యంలో కరువు కాటకాలు ఏర్పడాలని, వర్షాలు కురవొద్దని, తమ ప్రభుత్వం కూలిపోవాలని కోరుకుంటూ మాజీ మంత్రి హరీష్‌రావు, బీఆర్ఎస్ నేతలు పక్క రాష్ట్రాల్లో క్షుద్రపూజలు, చేతబడులు చేయిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఘాటుగా ఆరోపించారు. సాధారణంగా ఆలయాల్లో పూజలు చేస్తే సోషల్ మీడియాలో హల్‌చల్ చేసే హరీష్‌రావు ఈ క్షుద్రపూజల గురించి ఎందుకు రహస్యంగా ఉంచారని ప్రశ్నించారు. మరోవైపు కేసీఆర్ పై ఆయన బావమరిదే చేతబడి చేశాడని తనకు తెలిసిన వాళ్లతో చెబుతున్నాడని ఎద్దేవా చేశారు. శనివారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో సీఎం పాల్గొని, మిగతా 2లో..

# స్వేచ్ఛను కాపాడుకోవాలి

- ప్రజలకు రాహుల్ గాంధీ సందేశం
- ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు
- అహింసా మార్గంలో పయనించాలి
- రాజ్యాంగ విలువలను కాపాడుకోవాలి
- రాహుల్ గాంధీ కీలక సూచనలు
- ఏఐసిసి కార్యాలయంలో జెండావిష్కరణ
- మోదీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు




**హైదరాబాద్, సిరి న్యూస్:**
దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ దేశ ప్రజలందరికీ తన ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల వల్ల లభించిన స్వేచ్ఛ అనేది కేవలం మనకు అందిన కానుక మాత్రమే కాదని, దానిని ఎల్లప్పుడూ భద్రంగా కాపాడుకోవాల్సిన గురుతర బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందనే విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ఒక ప్రత్యేక సందేశాన్ని పంచుకున్నారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు యువత మరియు ప్రజలందరూ ఐక్యంగా నిలబడాల్సిన సమయం వచ్చిందని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ చూపించిన సత్యం, అహింస మార్గాల్లో పయనిస్తూ మిగతా 2లో..

# నిషేధిత జాబితా పేరుతో భూ దోపిడీ

- బండి సంజయ్ తీవ్ర విమర్శలు!
- 22ఏ నిషేధిత జాబితాపై ఆగ్రహం
- నిషేధిత జాబితాలో 95 లక్షల ఎకరాలు
- వేలం స్థలాలు 22ఏలో పెట్టడంపై అసహనం
- జెన్ జీకి మంత్రి పదవులు ఇవ్వాలని డిమాండ్
- రెండేళ్లలోనే రూ.3 లక్షల కోట్లు అప్పు చేశాన్న బండి
- కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని విమర్శ


**హైదరాబాద్, సిరి న్యూస్:**
తెలంగాణ రాష్ట్రంలో 22ఏ నిషేధిత జాబితా పేరుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహా దోపిడీకి తెరలేపిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం హైదరాబాదు నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో మొత్తం 2 కోట్ల 77 లక్షల ఎకరాల భూమి ఉంటే, అందులో ఏకంగా 95 లక్షల ఎకరాలను నిషేధిత జాబితాలో ఎలా పెడతారని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. గతంలో బీఆర్ఎస్ హయాంలో ఏనుగులను మింగేటోడు ఉంటే, ఇప్పుడు కాంగ్రెస్ హయాంలో పీనుగలను మింగేటోడు వచ్చాడని మిగతా 2లో..



# చీర దొంగతనం బయటపెట్టింది!

- 2023 చోరీ కేసును చేధించిన పోలీసులు
- హైదరాబాద్ బండ్లగూడ జాగీర్ వినాయక నగర్ ఘటన తాజాగా వెలుగులోకి..
- ఫంక్షన్‌కు దొంగిలించిన చీర కట్టుకొని వచ్చిన మహిళ
- గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చిన బాధితులు
- విచారించగా నేరాన్ని అంగీకరించిన నిందితులు

**హైదరాబాద్, సిరి న్యూస్:**
అక్కడ దొంగతనం జరిగి మూడేళ్లయింది. పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదుకు పరిష్కారం మాత్రం లభించలేదు. పోయిన నగలు, డబ్బులు రికవరీ కాలేదు. కానీ ఆ దొంగతనంలో డబ్బు, నలతో పాటు పోయిన ఒక చీరను కట్టుకొని ఓ ఫంక్షన్‌కు మహిళ రావడంతో అసలు విషయం బయటపడింది. దానిని గుర్తించిన బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో, పోలీసుల విచారణలో మూడేళ్ల క్రితం జరిగిన చోరీ కేసు కొలిక్కి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. హైదరాబాద్ నగరంలోని బండ్లగూడ జాగీర్ వినాయక నగర్ ప్రాంతంలో భార్య, పిల్లలతో మిగతా 2లో..



# స్వాతంత్ర్య యోధులను స్మరించుకోవడం మన విధి

- టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్
- హైదరాబాద్‌లోని మింట్ కాంపౌండ్ కార్పొరేట్ కార్యాలయంలో వేడుకలు



**హైదరాబాద్, ఆగస్టు 15 (సిరి న్యూస్):**
80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని మింట్ కాంపౌండ్‌లో గల టీజీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన మహనీయులు, స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవడం మిగతా 2లో..

# ఇందిరమ్మ రాజ్యంలో కరువు ఏర్పడాలని హరీశ్ రావు క్షుద్రపూజలు!

మొదటిపేజీ తరువాయి

పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్రవ్యాప్తంగా 1.05 కోట్ల మందికి లబ్ధి చేకూర్చే నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి అధికారికంగా శ్రీకారం చుట్టారు.

**సన్న బియ్యం సరఫరా.. రైతులకు బోనస్**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్ల పాలనలో రేషన్ కార్డులను అరకొరగా, ఇష్టారాజ్యంగా ఇచ్చిందని సీఎం రేవంత్ విమర్శించారు. మెదక్ గడ్డ నుండి ఎంపీగా పోటీ చేసి ప్రధాని అయిన ఇందిరాగాంధీ ఈ ప్రాంతాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేశారని, ఆమె పాలనను ఆదర్శంగా తీసుకుని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు. గతంలో కేసీఆర్ వరి వేస్తే ఉరి వేసుకున్నట్లే అని చెప్పి, తన ఫాంహౌస్‌లో వందల ఎకరాల్లో వరి పండించారని ఎద్దేవా చేశారు. తమ ప్రభుత్వం 3.48 కోట్ల కుటుంబాలకు 2.16 లక్షల క్వింటాళ్ల సన్నబియ్యం రేషన్ ద్వారా అందిస్తోందని, సన్న బియ్యం పండించే రైతులకు రూ.500 బోనస్ ప్రకటించి 32 నెలల్లోనే వడ్లకు రూ. 90 వేల కోట్ల నగదును బదిలీ చేశామని స్పష్టం చేశారు.

రూ. 21 వేల కోట్ల రుణమాఫీ.. కేసీఆర్‌కు సవాల్

తమ ప్రభుత్వం రైతుబంధు బంద్ చేసిందని అసత్య ప్రచారం చేస్తున్నారని, గతంలో ఇచ్చిన దానికంటే రూ. 2 వేలు అదనంగా కలిపి రెండు విడతలుగా ఎకరానికి రూ. 12 వేలు చెల్లించామని సీఎం తెలిపారు. ఏకకాలంలో 2 లక్షల వరకు రూ. 21 వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత తమదేనని, తెలంగాణలో అప్పులు లేని రైతులు ఉన్నారని కేంద్ర ప్రభుత్వమే నివేదిక ఇచ్చిందని గుర్తుచేశారు. గతంలో బీఆర్ఎస్ చేసిన పనులపై, ఇందిరమ్మ రాజ్యంలో చేపడుతున్న అభివృద్ధిపై అసెంబ్లీ వేదికగా దమ్ముంటే చర్చకు రావాలని కేసీఆర్‌కు బహిరంగ సవాల్ విసిరారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్లను మంజూరు చేశామని, 2034 వరకు ప్రజల ఆశీర్వాదం తమకే ఉండాలని కోరారు.

**త్వరలోనే మరిన్ని జాబ్ నోటిఫికేషన్లు**

నిరుద్యోగ యువతకు సభ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి తీపి కబురు అందించారు. తమ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు 70 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని, త్వరలోనే మరిన్ని ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి సంబంధించి నెక్స్ట్ జాబ్ నోటిఫికేషన్లు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ నేతలు కేవలం విద్యార్థులను, నిరుద్యోగులను రెచ్చగొట్టి వారి ప్రాణాలతో రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. విద్యార్థుల శవాల పునాదులపై అధికారంలోకి రావాలని కుట్రలు చేస్తున్న మాయగాళ్ల మాటలు నమ్మవద్దని, సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని సంక్షేమం వైపు నడిపిస్తున్న ప్రజా ప్రభుత్వాన్ని నమ్మాలని అభ్యర్థించారు.

**అప్పుల ఊబి నుంచి వికాసం వైపు తెలంగాణ**

గత కేసీఆర్ పాలనలో పదేళ్లలో రూ. 8.11 లక్షల కోట్ల అప్పులు చేశారని, ఆ అప్పులకు నెలకు రూ. 75 వేల కోట్ల వడ్డీ కడుతున్నామని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ చేసిన అప్పులకు వడ్డీలు కడుతూనే రాష్ట్రాని ఆర్థిక ఊబి నుంచి బయటకు తెస్తున్నామని తెలిపారు. బతుకమ్మ చీరల పేరిట గతంలో నాసిరకం చీరలు పంపిణీ చేస్తే పొలాల వద్ద పందులను బెదిరించేందుకు కట్టేవారని, తమ ప్రభుత్వం ఇచ్చే నాణ్యమైన చీరలతో మహిళలు సభకు రావడం సంతోషంగా ఉందన్నారు. గతంలో మహిళలకు మంత్రివర్గంలో అవకాశం ఇవ్వని బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని ధ్వజమెత్తారు.

**ఆసరా పింఛన్‌దారులకు భరోసా**

అర్హులైన ఆసరా పింఛన్‌దారులకు సంబంధించి లెక్కగట్టి మరీ లబ్ధి చేకూరుస్తామని, పింఛన్ల పెంపుపై త్వరలోనే స్పష్టమైన ప్రకటన చేస్తామని సీఎం భరోసా ఇచ్చారు. గతంలో డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు అని ఆహా నా పెళ్లంట సినిమాలో కోట శ్రీనివాసరావు లాగా ఊరించి, సొంత కుటుంబానికి ఫాంహౌస్‌లు, పదేకరాల గడులు కట్టుకున్నారని ఎద్దేవా చేశారు. ఏ ఊర్లో డబుల్ బెడ్ రూమ్ కట్టావో అక్కడ కేసీఆర్ ఓట్లు అడిగితే, ఇందిరమ్మ ఇండ్లు కట్టిన ఊరిలో తాను ఓట్లు అడుగుతానని, కేసీఆర్‌కు డిపాజిట్ కూడా రాదని దుయ్యబట్టారు. తమ పాలనలో మహిళా సంఘాలకు రూ. 60 వేల కోట్ల వడ్డీలేని రుణాలు అందిస్తూ మహిళా సాధికారతకు ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు.



# సికింద్రాబాద్‌లోని రైల్వే నిలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

మొదటిపేజీ తరువాయి

ఆకట్టుకున్నాయి.

**దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన త్యాగధనులకు నివాళి**

భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ చారిత్రాత్మక సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు సంజయ్ కుమార్ శ్రీవాస్తవ శుభాకాంక్షలు తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం సాధించిపెట్టిన సమరయోధుల ధైర్యసాహసాలను, త్యాగాలను ఆయన స్మరించుకున్నారు. దేశ పురోగతి, అభివృద్ధి పట్ల ప్రతి ఒక్కరూ తమ నిబద్ధతను పునరుద్ఘాటించుకోవాలని పిలుపునిచ్చారు.

**రైల్వే జోన్ విజయాలు, ప్రగతి వివరాలు..**

ఈ ఏడాది జూన్ 1 నుంచి దక్షిణ కోస్తా రైల్వే కార్యకలాపాలు ప్రారంభమైన నేపథ్యంలో, దక్షిణ మధ్య రైల్వే ప్రస్తుతం సికింద్రాబాద్, హైదరాబాద్, నాందేడ్ డివిజన్‌లతో 3,605 రూట్ కిలోమీటర్ల పరిధిలో విస్తరించి ఉందని జీఎం తెలిపారు. ఈ మార్పుల మధ్య కూడా జోన్ తన కార్యకలాపాల సామర్థ్యాన్ని చాటుకుంటూ ప్రశంసనీయమైన పనితీరును కనబరుస్తోందన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరపు మొదటి నాలుగు నెలల్లో జోన్ రూ. 4,060.57 కోట్ల స్థూల ఆదాయాన్ని నమోదు చేసిందని, ఇందులో సరుకు రవాణా ఆదాయం రూ. 2,640.80 కోట్లు, ప్రయాణీకుల ఆదాయం రూ. 1,236.88 కోట్లు ఉన్నాయని వెల్లడించారు. ఈ కాలంలో 30.593 మిలియన్ టన్నుల వస్తువులను రవాణా చేసినట్లు పేర్కొన్నారు.

**భద్రతకు పెద్దపీట - మౌలిక వసతుల అభివృద్ధి..**

అన్ని కార్యకలాపాల్లో అత్యున్నత భద్రతా ప్రమాణాలు పాటించేందుకు జోన్ నిరంతరం కట్టుబడి ఉందని సంజయ్ కుమార్ శ్రీవాస్తవ స్పష్టం చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 135.22 కిలోమీటర్ల మేర ట్రాక్ పునరుద్ధరణ పనులు చేపట్టడంతో పాటు, 20 రోడ్డు అండర్ బ్రిడ్జిలను నిర్మించామని తెలిపారు. కవచ్ మరియు డిజిటల్ ఇంటర్‌లాకింగ్ వ్యవస్థల అభివృద్ధిలో మార్గదర్శక కృషి చేసినందుకుగాను దక్షిణ ఉత్తమ జోనల్ రైల్వే జాతీయ ఎస్ అండ్ టీ అవార్డును గెలుచుకుందని చెప్పారు. ఆసిఫాబాద్ సిర్‌పూర్ కాగజ్‌నగర్ సెక్షన్ మధ్య ట్రిప్లింగ్ పూర్తి కావడంతో, ముఖ్యమైన కాజీపేట బల్హార్షా ట్రిప్లింగ్ ప్రాజెక్ట్ పూర్తయిందని తెలిపారు. ప్రయాణీకుల సౌకర్యార్థం ఈ ఏడాది 4 జతల కొత్త రైళ్లను, 31 జతల ప్రత్యేక రైళ్లను రెగ్యులర్ సర్వీసులుగా క్రమబద్ధీకరించామని, 75 ప్రత్యేక రైళ్లతో పాటు 652 అదనపు కోచ్‌లు జత చేశామని వివరించారు. పర్యావరణ సుస్థిరతలో భాగంగా సౌర విద్యుత్ సామర్థ్యాన్ని 13.34 మెగావాట్లకు విస్తరించామని, మిషన్ జీరో స్క్రాప్ కింద జోన్ అద్భుతమైన ఫలితాలు సాధించిందని ఆయన పేర్కొన్నారు.



# నిషేధిత జాబితా పేరుతో భూ దోపిడీ

మొదటిపేజీ తరువాయి

ఘాటు వ్యాఖ్యలు చేశారు.

ప్రభుత్వమే స్వయంగా అమ్మిన భూములు, హెచ్ఎండీఏ ద్వారా వేలం వేసిన స్థలాలు, పరిశ్రమలకు కేటాయించిన భూములతో పాటు సామాన్య ప్రజలు తమ కష్టార్జితంతో కొనుక్కున్న భూములను కూడా 22ఏ జాబితాలో పెట్టడం ఏంటని బండి సంజయ్ మండిపడ్డారు. తమ భూములను ఈ నిషేధిత జాబితా నుంచి తొలగించాలంటూ సామాన్యులు ఏళ్ల తరబడి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నా, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కూడా వారి సమస్యలను పట్టించుకోవడంలేదని ఆయన విమర్శించారు. బాధితుల వేదనను ప్రభుత్వం తక్షణమే గుర్తించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

వచ్చే విద్యా సంవత్సరం నుండి ఫీజు రీయింబర్స్ మెంట్ డబ్బులను అడ్వాన్స్ గా విద్యార్థుల ఖాతాల్లో జమ చేస్తామంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బండి సంజయ్ ఘాటుగా స్పందించారు. గత విద్యార్థుల పాత బకాయిలనే సరిగ్గా చెల్లించని ప్రభుత్వం, వచ్చే ఏడాది నుండి అడ్వాన్స్ ఇస్తామంటే ప్రజలు ఎలా నమ్ముతారని ప్రశ్నించారు. ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లించకపోవడంపై న్యాయస్థానాలు తీవ్రంగా మందలించినా తీరు మార్చుకోని కాంగ్రెస్ సర్కార్, ఇప్పుడు ఆచరణ సాధ్యం కాని మాటలు చెబుతోందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ కు నిజంగా చిత్తశుద్ధి ఉంటే తక్షణమే బకాయిలన్నీ విడుదల చేయాలని అన్నారు. కాంగ్రెస్ అభయహస్తం కాస్త తెలంగాణ ప్రజల పాలిట భస్మాసుర హస్తంగా మారిందని ధ్వజమెత్తారు.

చట్టసభల్లో 21 ఏళ్ల యువతకు అవకాశాలు కల్పిస్తామంటూ కాంగ్రెస్ చేస్తున్న ప్రకటనల వెనుక రాజకీయ కోణం ఉందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి యువతపై నిజంగా ప్రేమ ఉంటే, తక్షణమే జెన్ జీ (Gen Z) యువతకు మంత్రి పదవులు, ఎమ్మెల్సీ స్థానాలు కేటాయించి తమ ఉదారతను చాటుకోవాలని సవాలు విసిరారు. కాంగ్రెస్ నేతల మోసపూరిత మాటలను ఎండగట్టాలని, వారి వెనుక ఉన్న అంతరార్థాన్ని గ్రహించి నిలదీయాలని యువతకు పిలుపునిచ్చారు. అవినీతికి తావులేకుండా పారదర్శక పాలన అందిస్తున్న భారతీయ జనతా పార్టీకి తెలంగాణలో ఒక్కసారి ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనల మధ్య ఎలాంటి వ్యత్యాసం లేదని బండి సంజయ్ స్పష్టం చేశారు. కేసీఆర్ తన పదేళ్ల పాలనలో రూ. 6 లక్షల కోట్ల అప్పులు చేస్తే, రేవంత్ రెడ్డి కేవలం రెండున్నరేళ్ల వ్యవధిలోనే రూ. 3 లక్షల కోట్ల అప్పులు తెచ్చారని గణాంకాలతో వివరించారు. ఎన్నికల సమయంలో అడ్డగోలు హామీలిచ్చి ప్రజలను మోసం చేయడం బీఆర్ఎస్ అలవాటుగా చేసుకుంటే, కాంగ్రెస్ పార్టీ కూడా 6 గ్యారంటీలు, 420 హామీల పేరుతో అధికారంలోకి వచ్చి అదే మోసాన్ని కొనసాగిస్తోందని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో ఒకే కుటుంబం రాష్ట్రాన్ని దోచుకుంటే, కాంగ్రెస్ పాలనలో మంత్రులు, ఎమ్మెల్యేలతో పాటు ఢిల్లీ పెద్దలకు కూడా దోచిపెడుతున్నారని ఆరోపించారు. రాష్ట్ర జనాభా ప్రాతిపదికన ప్రభుత్వం ఇస్తున్న హామీల తీరుపై బండి సంజయ్ తీవ్ర ప్రశ్నలు సంధించారు. తెలంగాణ జనాభా సుమారు 3.5 కోట్లు ఉంటే, అందులో 3 కోట్ల 43 లక్షల మందికి ఉచిత బియ్యం ఇస్తున్నామని ప్రభుత్వం చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో దాదాపు 30 లక్షల మంది ఆదాయపు పన్ను (ఇన్ కమ్ టాక్స్) చెల్లిస్తున్నారని, మరి వారికి కూడా ఉచిత బియ్యం ఇస్తున్నారా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చలేక కాంగ్రెస్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని, హామీలిచ్చే సమయంలో ప్రభుత్వ ఖజానాలో డబ్బులు లేవనే విషయం అనుభవజ్ఞులైన కాంగ్రెస్ నేతలకు తెలియదా అని ప్రశ్నించారు. దేశాన్ని, రాష్ట్రాన్ని ఐదు దశాబ్దాలకు పైగా పాలించిన అనుభవం ఉందని చెప్పుకునే కాంగ్రెస్ నేతలు, అమలుకు సాధ్యం కాని హామీలు ఇచ్చి ప్రజలను వంచించారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

విపక్షాలు ఎన్ని విమర్శలు చేసినా తెలంగాణ పురోగతికి కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. గత 12 ఏళ్ల కాలంలో తెలంగాణ ప్రాంత అభివృద్ధికి కేంద్రం రూ. 13 లక్షల కోట్లు ఖర్చు చేసినట్లు స్పష్టం చేశారు. కేవలం జాతీయ రహదారులు, రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణం కోసమే రూ. 1.74 లక్షల కోట్లు కేటాయించామని తెలిపారు.

అంతేకాకుండా తెలంగాణ గుండా వెళ్లే బుల్లెట్ ట్రైన్ కారిడార్ నిర్మాణానికి మరో రూ. 1.5 లక్షల కోట్లు వెచ్చించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. రాష్ట్రంలో రాబోయే రోజుల్లో డబుల్ ఇంజిన్ సర్కార్ (కేంద్రం, రాష్ట్రంలో ఒకే పార్టీ పాలన) ఏర్పడితేనే వేగవంతమైన అభివృద్ధి సాధ్యమవుతుందని బండి సంజయ్ ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ చెప్పే అసత్య ప్రచారాలను తిప్పికొట్టి, నిజమైన అభివృద్ధికి పౌరులంతా సహకరించాలని కోరారు.

# స్వేచ్ఛను కాపాడుకోవాలి

మొదటిపేజీ తరువాయి

రాజ్యాంగ విలువలను నిలబెట్టుకోవాలని రాహుల్ గాంధీ తన సందేశంలో కోరారు. ప్రతి ఒక్కరూ త్రివర్ణ పతాకాన్ని తమ గుండెల్లో నిలుపుకోవాలని, ఎలాంటి క్లిష్ట పరిస్థితులు ఎదురైనా ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుకోవడమే అత్యంత ప్రధానమని చెప్పారు. మన పూర్వీకులు అందించిన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను అంతే భద్రంగా రాబోయే భవిష్యత్ తరాలకు అందించాల్సిన చారిత్రక బాధ్యత నేటి తరం భుజస్కంధాలపై ఉందన్నారు.

అటు ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) ప్రధాన కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రసంగిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ తీరుపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎర్రకోట వేదికగా ప్రధాని మోదీ ప్రసంగిస్తూ దేశంలో జరిగిన ప్రతి మంచి పనికి, అభివృద్ధికి తన ప్రభుత్వమే కారణమనేలా క్రెడిట్ తీసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. దేశ పురోగతిలో గత కాంగ్రెస్ ప్రభుత్వాలు వహించిన కీలక పాత్రను ఎవరూ విస్మరించలేరని ఖర్గే స్పష్టం చేశారు. దేశ ప్రజలకు చట్టబద్ధమైన హక్కులు కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుందని ఖర్గే గుర్తుచేశారు. పేదలకు ఆసరాగా నిలిచే ఉపాధి హామీ చట్టం (ఎంఎన్ఆర్ఈజీఏ), సమాచార హక్కు చట్టం, విద్యా హక్కు చట్టం మరియు ఆహార భద్రతా చట్టం వంటి విప్లవాత్మకమైన చట్టాలను కాంగ్రెస్ ప్రభుత్వాలే దేశంలోకి తీసుకువచ్చాయని చెప్పారు. ఈ హక్కుల ఆధారిత విధానాల రూపకల్పన వెనుక కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ కృషి ఎంతో ఉందన్నారు. ఎవరు ఏ చట్టం తెచ్చారో చరిత్రలోనే స్పష్టంగా నమోదై ఉందని, కాబట్టి క్రెడిట్ ఎవరికి దక్కాలో ప్రజలకు బాగా తెలుసని వ్యాఖ్యానించారు.

అంతకుముందు దేశ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ఖర్గే విడుదల చేసిన సందేశంలో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. అమరవీరుల ధైర్యం, త్యాగ నిరతి మనందరికీ నిరంతరం స్ఫూర్తినిస్తాయని చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చి సుదీర్ఘ కాలం పూర్తయినప్పటికీ, దేశం సాధించాల్సిన లక్ష్యాలు మరియు ఆకాంక్షలు ఇంకా చాలా ఉన్నాయని తెలిపారు. బ్రిటిష్ పాలన నుంచి విముక్తి పొందడం మాత్రమే స్వాతంత్ర్యం కాదని, రాజ్యాంగం కల్పించిన సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం మరియు నిర్భయంగా మాట్లాడే హక్కును అనుభవించడమే నిజమైన స్వాతంత్ర్యానికి ప్రతీక అని వెల్లడించారు. గత పదేళ్ల పాలనలో దేశ రాజ్యాంగ విలువలకు, ప్రజాస్వామ్య సంస్థల స్వయంప్రతిపత్తికి మరియు సమాజంలోని సౌభ్రాతృత్వానికి తీవ్రమైన ముప్పు వాటిల్లిందని ఖర్గే తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. దేశ యువతకు తగిన ఉద్యోగ అవకాశాలు లభించినప్పుడే వారి ఆశయాలు నెరవేరుతాయని పేర్కొన్నారు. అలాగే దేశానికి అన్నం పెట్టే రైతు సోదరుల శ్రమకు సరైన మద్దతు ధర మరియు గౌరవం దక్కాలని, మహిళలకు అన్ని రంగాల్లో సమాన సాధికారతతో పాటు దేశ నిర్ణయాధికారంలో భాగస్వామ్యం లభించాలని డిమాండ్ చేశారు.

దేశంలో వెనుకబడిన వర్గాల హక్కుల గురించి ఖర్గే ప్రత్యేకంగా ప్రస్తావించారు. దళితులు, ఆదివాసీలు, ఇతర వెనుకబడిన తరగతులు (ఓబీసీలు), మైనారిటీలు మరియు ఆర్థికంగా బలహీనవర్గాలకు రాజ్యాంగం హామీ ఇచ్చిన సామాజిక న్యాయం మరియు సమానత్వం పూర్తిగా అమలు కావాలని కోరారు. రాజ్యాంగ స్ఫూర్తి ఆధారంగా ప్రతి పౌరుడి హక్కులకు భద్రత కల్పించినప్పుడే దేశం ప్రగతి పథంలో ముందుకు సాగుతుందని తెలిపారు. మొత్తానికి 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ అగ్ర నేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలు అమరవీరులకు నివాళులర్పిస్తూనే, దేశంలో రాజ్యాంగ రక్షణ మరియు ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పౌరులందరూ నడుంబిగించాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ బద్ధమైన హక్కుల సాధనకు మరియు సామాజిక న్యాయం కోసం తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని ఈ వేదికగా వారు స్పష్టం చేశారు.

# చీర దొంగతనం బయటపెట్టింది!

మొదటిపేజీ తరువాయి

కలిసి నివసిస్తున్న యాదయ్య అనే వ్యక్తి అనారోగ్యంతో 2023 సెప్టెంబర్ 16వ తేదీన ఆసుపత్రిలో చేరారు. తిరిగి 19వ తేదీన ఇంటికి వచ్చేసరికి ఇంట్లో ఉన్న రూ.2,50,000 నగదు, 9 తులాల బంగారం, కొన్ని చీరలు దొంగిలించబడ్డాయని గుర్తించారు. అప్పట్లో ఆ విషయంపై బాధితుడు యాదయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. మూడేళ్ళుగా ఆ దొంగతనం కేసుకు సంబంధించి ఎలాంటి పురోగతి లేదు. పోలీసులు పలు కోణాల్లో విచారించినా నిందితుల ఆచూకీ లభించలేదు. అయితే ఇటీవల జరిగిన ఓ ఫంక్షన్‌కు, యాదయ్య వాళ్ళ ఇంటి వెనుక ఉండే స్వప్న (29) అనే మహిళ తాము పోగొట్టుకున్న చీరనే కట్టుకొని రావడాన్ని యాదయ్య భార్య గుర్తించారు. వెంటనే అప్రమత్తమై పోలీసులకు సమాచారం అందించారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు స్వప్న, ఆమె భర్త రాములు (35)లను అదుపులోకి తీసుకుని విచారించారు. మొదట ఆ చీర తనదేనని వారు బుకాయించినప్పటికీ, పోలీసుల తమదైన శైలి విచారణలో తామే యాదయ్య ఇంట్లో దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారు. నిందితులపై దొంగతనం కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు.



# అర్హులందరికీ రేషన్ కార్డులు.. నిరంతర ప్రక్రియ

- **అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తామని ప్రకటన**
- **ఇప్పటికే 16 లక్షల కొత్త కార్డులు జారీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం**
- **ప్రతి వ్యక్తికి 6 కిలోల సన్న బియ్యం ఉచితంగా పంపిణీ**
- **స్మార్ట్ రేషన్ కార్డు కుటుంబానికి గౌరవం, భరోసా అని వ్యాఖ్యలు**

హైదరాబాద్, సిరి న్యూస్:

రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు మంజూరు చేస్తామని, ఇది నిరంతర ప్రక్రియ అని రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం సంగారెడ్డిలో నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా 16 లక్షల కొత్త రేషన్ కార్డులు జారీ చేసిందని, ఇది ఒక చారిత్రక ఘట్టమని అభివర్ణించారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. గతంలో ప్రజలకు నాణ్యత లేని దొడ్డు బియ్యాన్ని సరఫరా చేసేవారని, అయితే తమ ప్రభుత్వం రైతులకు క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లించి సన్న బియ్యాన్ని సేకరిస్తోందని తెలిపారు. దేశంలో మరే ఇతర రాష్ట్రంలో లేని విధంగా ప్రతి వ్యక్తికి 6 కిలోల చొప్పున సన్న బియ్యాన్ని ఉచితంగా అందిస్తున్నట్లు ఆయన వివరించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, స్మార్ట్ రేషన్ కార్డు కేవలం ఆహార భద్రతకే కాకుండా, అది ఒక కుటుంబానికి ప్రభుత్వం కల్పించే గౌరవం, గుర్తింపు అని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల్లో లేని ఎన్నో సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తోందని, అందులో భాగంగానే ప్రతి నియోజకవర్గానికి 3,000 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని తెలిపారు. కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారి అర్హతలను పరిశీలించి, త్వరలోనే వారికి కూడా కార్డులు జారీ చేస్తామని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

# ఇంటికి వచ్చి ఉరికించి కొడతాం

- **మహేశ్ గౌడ్‌పై వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ నేతలు**
- **ఎంపీ అరవింద్‌పై గాంధీ భవన్‌లో మీడియా సమావేశం**
- **హద్దు మీరితే ఉరికించి కొడతామని ఘాటు హెచ్చరిక**
- **పసుపు బోర్డు, గల్ఫ్ బాధితులపై అరవింద్‌ను నిలదీసిన నేతలు**
- **పదవికి రాజీనామా చేసి గెలవాలని సవాల్**



హైదరాబాద్, సిరి న్యూస్:

నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్‌పై కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌పై అరవింద్ చేసిన వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు. తన వైఖరి మార్చుకోకపోతే ఇంటికి వచ్చి ఉరికించి కొడతామని ఘాటుగా హెచ్చరించారు. శనివారం గాంధీ భవన్‌లో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, కార్పొరేషన్ల ఛైర్మన్లు ఈరవత్రి అనిల్, మెట్టు సాయికుమార్ సంయుక్తంగా విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

ఈ సందర్భంగా ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ, అరవింద్ తన నోటి దురుసును అదుపులో పెట్టుకోవాలని హితవు పలికారు. ఎన్ఎస్‌యూఐ స్థాయి నుంచి కష్టపడి పైకొచ్చిన బీసీ బిడ్డ మహేశ్ కుమార్ గౌడ్‌ను విమర్శించే స్థాయి అరవింద్‌కు లేదని మండిపడ్డారు. తండ్రి పేరును వాడుకుని రాజకీయాల్లోకి వచ్చిన అరవింద్, స్వయంకృషితో ఎదిగిన నాయకులను విమర్శించడం హాస్యాస్పదమని పేర్కొన్నారు. నిజామాబాద్‌కు పసుపు బోర్డు ఎక్కడ తెచ్చారో, గల్ఫ్ బాధితుల సంక్షేమం కోసం ఏం చేశారో అరవింద్ స్పష్టం చేయాలని అనిల్ డిమాండ్ చేశారు. గల్ఫ్ మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా అందిస్తుంటే, అరవింద్ కేవలం విమర్శలు చేయడానికే పరిమితమయ్యారని దుయ్యబట్టారు. డీఎస్ కుటుంబానికి వేల కోట్ల రూపాయల ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చాయో సమాధానం చెప్పాలని నిలదీశారు.

సాయికుమార్ మాట్లాడుతూ, అరవింద్ మాటలు మద్యం దుకాణాల వద్ద తాగుబోతుల మాట్లాడే తీరులో ఉన్నాయని విమర్శించారు. దమ్ముంటే ఎంపీ పదవికి రాజీనామా చేసి కౌన్సిలర్‌గా గెలిచి చూపాలని సవాల్ విసిరారు. "ఇంకోసారి హద్దు మీరితే ఇంటికి వచ్చి మరీ గుణపాఠం చెబుతాం" అని హెచ్చరించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు తన పార్టీ నాయకులను అదుపులో ఉంచుకోవాలని,

# ఎర్రకోటపై స్వాతంత్ర్య వేడుకలు



- 13వ సారి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రధాని మోదీ
- హెలికాప్టర్ల ద్వారా పూలవర్షం కురిపించిన ప్రధాని మోదీ
- తొలిసారిగా అధికారికంగా జాతీయ గేయం 'వందేమాతరం'
- వేడుకలకు ముందు రాజ్‌ఘాట్ వద్ద గాంధీకి మోదీ నివాళి
- వికసిత్ భారత్ 2047 లక్ష్య సాధన కోసం 'సప్తధార'
- 7 కీలక అంశాల సంస్కరణల అజెండా ప్రకటన
- ఉత్పత్తి రంగం, విడిభాగాల తయారీపై దృష్టి
- భారత్‌ను గ్లోబల్ సప్లై చైన్‌గా మార్చాలని ప్రధాని పిలుపు
- వ్యవసాయం, యూపీఐ నుంచి 6జీ టెక్నాలజీ
- గతిశక్తి, రక్షణ రంగాల్లో స్వయం సమృద్ధే ధ్యేయం

**హైదరాబాద్, సిరి న్యూస్:**

దేశ రాజధాని ఢిల్లీలోని చారిత్రాత్మక ఎర్ర కోట ప్రాంగణంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా మరియు కోలాహలంగా జరిగాయి. దేశవ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొనగా, ఎర్ర కోట ప్రాకారంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రధాని మోదీ ఎర్రకోటపై మువ్వన్నెల జెండాను ఎగురవేయడం ఇది వరుసగా 13వ సారి కావడం ఒక ప్రత్యేక విశేషం. జాతీయ జెండా ఆవిష్కరణ పూర్తయిన వెంటనే భారత వాయుసేనకు చెందిన హెలికాప్టర్లు ఎర్రకోటపై పైనుంచి పూలవర్షం కురిపించగా ప్రాంగణమంతా పూలవర్షం కురిపించగా ప్రాంగణమంతా చప్పట్లతో మారుమోగింది.

ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఒక చారిత్రక ఘట్టానికి వేదికయ్యాయి. దేశ చరిత్రలోనే తొలిసారిగా ఎర్రకోట స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండా ఆవిష్కరణకు ముందు జాతీయ గేయం 'వందేమాతరం'ను అత్యంత భక్తిశ్రద్ధలతో ఆలపించారు. వందేమాతర గీతాలాపనతో ఎర్రకోట పరిసర ప్రాంతాలన్నీ దేశభక్తి పారవశ్యంతో పులకించిపోయాయి. వేడుకల ప్రారంభానికి ముందు ప్రధాని మోదీ తన అధికారిక నివాసం నుంచి నేరుగా రాజ్‌ఘాట్‌కు చేరుకుని జాతిపిత మహాత్మా గాంధీ సమాధి వద్ద పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఎర్రకోటకు చేరుకున్న ప్రధానికి కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్, రక్షణ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్ ఘన స్వాగతం పలికారు.

జెండా ఆవిష్కరణ అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ ఎర్రకోట వేదికగా దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ పవిత్ర దినాన ప్రతి భారతీయ హృదయం వందే మాతరం నినాదంతో మారుమోగుతోందని చెప్పారు. దేశంలో 'హర్ ఘర్ తిరంగా, హర్ మన్ తిరంగా' స్ఫూర్తి కనిపిస్తోందని హర్షం వ్యక్తం చేశారు. వేలాది మంది వీరుల త్యాగాలు, బలిదానాల ఫలితంగానే మనకు ఈ స్వాతంత్ర్యం లభించిందని గుర్తుచేస్తూ, జాతిపిత బాపూజీతో పాటు స్వాతంత్ర్య సమరయోధులందరికీ భావోద్వేగంతో నివాళులర్పించారు. ఇటీవల దేశంలోని కొన్ని ప్రాంతాల్లో సంభవించిన తీవ్ర వరదలు, కొండ చరియలు విరిగిపడటం వల్ల నష్టపోయిన బాధితులందరికీ యావత్ దేశం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.

భారతదేశాన్ని 2047 నాటికి పూర్తిస్థాయి అభివృద్ధి చెందిన దేశంగా (వికసిత్ భారత్) తీర్చిదిద్దడమే తమ ప్రధాన లక్ష్యమని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. ఈ గొప్ప లక్ష్యాన్ని సాధించడానికి "సప్తధార" పేరుతో ఏడు కీలక రంగాల సంస్కరణల అజెండాను అమలు చేయబోతున్నట్లు ప్రకటించారు. సంస్కరణలు అనేది తమ ప్రభుత్వానికి కేవలం ఆర్భాటపు మాటలు కావని, అదొక దృఢ విశ్వాసమని స్పష్టం చేశారు. స్వయం సమృద్ధి, స్వావలంబన సాధించినప్పుడే ఏ దేశమైనా ప్రపంచంలో గొప్ప శక్తిగా ఎదుగుతుందని చెప్పారు.

ఈ సప్తధార అజెండాలో మొదటి అంశంగా 'ఉత్పాదక శక్తి' (తయారీ రంగం) కి ప్రధాని ప్రాధాన్యమిచ్చారు. భారత్ భవిష్యత్ ప్రగతికి మాన్యుఫ్యాక్చరింగ్ రంగం వెన్నుముక అని, విడిభాగాల తయారీ నుంచి పూర్తి ఉత్పత్తుల వరకు దేశంలోనే తయారీ సామర్థ్యాలను భారీగా పెంచాలని పిలుపునిచ్చారు. తద్వారా ప్రపంచ సరఫరా వ్యవస్థలో (గ్లోబల్ సప్లై చైన్) భారత్ ఒక ప్రధాన భాగస్వామిగా మారాలన్నారు. రెండవ అంశంగా 'రైతులు ఆహార రంగాన్ని' పేర్కొన్నారు. దేశ ప్రగతిలో రైతుల పాత్ర అత్యంత కీలకమైనదని, వ్యవసాయం మరియు ఆహార శుద్ధి రంగానికి (ఫుడ్ ప్రాసెసింగ్) మరింత ప్రోత్సాహం అందిస్తామని వెల్లడించారు.

సప్తధారలో మూడవ శక్తిగా 'సాంకేతికత మరియు ఆవిష్కరణలు' నిలిచాయి. ఇప్పటికే యుపిఐ డిజిటల్ చెల్లింపుల ద్వారా భారత్ తన సత్తాను ప్రపంచానికి చాటిందని గుర్తుచేశారు. మున్ముందు డేటా సెంటర్లు, రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో భారత్ ప్రపంచ స్థాయి కేంద్రంగా మారాలని ఆకాంక్షించారు. అలాగే స్వదేశీ సాంకేతికతతో అభివృద్ధి చేస్తున్న 'మేడ్ ఇన్ ఇండియా 6జీ' సేవలను దేశవ్యాప్తంగా వేగంగా విస్తరించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. నాల్గవ అంశంగా 'గతి శక్తి' ద్వారా మెరుగైన మౌలిక సదుపాయాలు, ఎక్స్‌ప్రెస్‌వేలు, లాజిస్టిక్స్ అనుసంధానాన్ని పెంచి వ్యాపారాలను, రవాణాను మరింత వేగవంతం చేస్తామన్నారు.

ఐదవ శక్తిగా 'రక్షణ రంగం'లో స్వయం సమృద్ధి సాధించడమే లక్ష్యమని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. విదేశీ ఆయుధాలపై ఆధారపడటం తగ్గించి, దేశీయంగానే ఆయుధాలు, డ్రోన్లు, డ్రోన్ నిరోధక సాంకేతికతల తయారీపై భారీగా పెట్టుబడులు పెంచుతున్నట్లు చెప్పారు. ఆరవ శక్తిగా 'గ్రీన్ ఎనర్జీ' కి పెద్దపీట వేస్తున్నామని, పర్యావరణ పరిరక్షణతో పాటు స్వచ్ఛమైన విద్యుత్ వనరుల వైపు భారత్ వేగంగా పయనిస్తోందని తెలిపారు. ఈ రంగంలో కొత్త ఆవిష్కరణలు చేయాలని యువతకు పిలుపునిచ్చారు. చివరగా ఏడవ శక్తిగా 'సాఫ్ట్ పవర్' ద్వారా ప్రపంచంలో భారత్ తన సాంస్కృతిక ప్రభావాన్ని విస్తరిస్తుందని చెప్పారు. మన ప్రాచీన యోగా, హస్తకళలతో పాటు ఆధునిక సినిమా, యానిమేషన్, గేమింగ్, డిజిటల్ కంటెంట్ వంటి సృజనాత్మక రంగాల ద్వారా భారతదేశ ప్రతిభను గ్లోబల్ స్థాయికి తీసుకెళ్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధి కోసం భాగస్వాములు కావాలని కోరుతూ ప్రధాని మోదీ తన ప్రసంగాన్ని ముగించారు.



# మహనీయుల త్యాగాలు మరువొద్దు

ప్రాణ త్యాగాల పునాదులపైనే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని, వారి త్యాగ నిరతిని ప్రతి ఒక్కరూ ఎల్లవేళలా స్మరించుకోవాలని మంత్రి కోరారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలను అందించడమే లక్ష్యంగా పనిచేస్తోందని స్పష్టం చేశారు.

జిల్లా అభివృద్ధి మరియు నూతన సంక్షేమ కార్యక్రమాలపై మంత్రి సీతక్క కీలక ప్రకటన చేశారు. ఈనెల 16వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ములుగు జిల్లా పర్యటనకు రానున్నట్లు తెలిపారు. మేడారంలో జరిగే కార్యక్రమంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆహార భద్రతను పటిష్టం చేయడానికి రూపొందించిన క్యూఆర్ కోడ్ నూతన రేషన్ కార్డులు, చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించనున్నారని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారానే రాష్ట్ర వ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ ప్రారంభమవుతుందని వివరించారు.

ములుగు జిల్లాలో ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ గ్యారంటీ పథకాల ప్రగతిని మంత్రి ఈ సందర్భంగా వివరించారు. మహాలక్ష్మి పథకం ద్వారా జిల్లాలోని మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించి రూ. 147.61 కోట్లను ఆదా చేసుకున్నారని తెలిపారు. గృహ అవసరాల కోసం రూ. 500లకే 3,17,469 గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. అలాగే గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించే 46,357 అర్హత కలిగిన గృహాలకు ఉచితంగా విద్యుత్ అందిస్తున్నామన్నారు. విద్యుత్ సరఫరాను మరింత మెరుగుపరచేందుకు జిల్లాకు 35 నూతన 33/11 కేవీ సబ్ స్టేషన్లు మంజూరు కాగా, రూ. 41.88 కోట్లతో 12 సబ్ స్టేషన్ల నిర్మాణాన్ని ఇప్పటికే పూర్తి చేశామని చెప్పారు. గుడిసెలు లేని తెలంగాణను ఆవిష్కరించేందుకు ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశపెట్టి ములుగు నియోజకవర్గంలో 5,194 ఇండ్లను నిర్మించడంతో పాటు 1,636 గృహప్రవేశాలను విజయవంతంగా పూర్తి చేశామన్నారు. వైద్యం, విద్య మరియు గ్రామీణాభివృద్ధి రంగాలకు తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. కార్పొరేట్ స్థాయిలో మెరుగైన వైద్య సేవలు అందించడానికి ములుగు, ఏటూరునాగారం ప్రధాన ఆస్పత్రుల్లో కోట్లాది రూపాయలతో ఆధునిక వైద్య పరికరాలను ఏర్పాటు చేశామన్నారు. నూతన పరిజ్ఞానంతో విద్యా బోధన అందించేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. స్వయం సహాయక మహిళా సంఘాలకు రూ. 9.07 కోట్ల వడ్డీ లేని రుణాలను పంపిణీ చేశామని, నూతనంగా ఏర్పాటైన గ్రామ పంచాయతీల అభివృద్ధికి 15వ ఆర్థిక సంఘం ద్వారా రూ. 22.26 కోట్ల నిధులను జమ చేశామని చెప్పారు. ములుగు మున్సిపాలిటీ పరిధిలో రూ. 15 కోట్లతో సిసి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను విస్తరిస్తున్నామని తెలిపారు. ఐటీడీఏ ద్వారా ఏటూరునాగారం పరిధిలోని గిరిజనులకు సంక్షేమ ఫలాలు అందిస్తూ పర్యాటక రంగాన్ని వేగంగా అభివృద్ధి చేస్తున్నామని వివరించారు.మరోవైపు హన్మకొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా ముందుకు సాగుతోందని మంత్రి పొంగులేటి తెలిపారు. హన్మకొండ జిల్లాలో ప్రభుత్వం చేపట్టిన విప్లవాత్మక మార్పులు, మౌలిక వసతుల కల్పనను ఈ సందర్భంగా వివరించారు.

హన్మకొండ వేడుకల్లో వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వ్యవసాయం, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్యం, మత్స్య, గృహ నిర్మాణం, విద్య, జీడబ్ల్యూఎంసీ, రెవెన్యూ, పశుసంవర్ధక శాఖలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతిబింబించేలా శకటాలను రూపొందించి ప్రదర్శించారు. ఇవి ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అదే విధంగా వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి సాంస్కృతిక నృత్యాలు, గేయాలు వేడుకలకు విశేష శోభను తీసుకువచ్చాయి.

ములుగులో జరిగిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు, డిఎఫ్ఓ వికాస్ మీనా, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ములుగు మున్సిపల్ చైర్మన్ చింత నిప్పుల చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య యోధులను స్మరించుకోవడం మన విధి

మొదటిపేజీ తరువాయి

స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవడం ప్రతి భారతీయుడి ప్రాథమిక బాధ్యత అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, విద్యుత్ వినియోగదారులకు, టీజీఎస్పీడీసీఎల్ ఉద్యోగులు, ఇంజినీర్లు, కార్మికులు మరియు వారి కుటుంబ సభ్యులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. నాణ్యమైన విద్యుత్ సేవలను అందించడంలో టీజీఎస్పీడీసీఎల్ ఉద్యోగులు చూపుతున్న అంకితభావం, కృషిని ఆయన అభినందించారు. సంస్థకు మరింత గుర్తింపు, మంచి పేరు తీసుకురావడానికి ఇదే ఉత్సాహం, నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. వినియోగదారులకు విశ్వసనీయమైన, నాణ్యమైన మరియు నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించడమే టీజీఎస్పీడీసీఎల్ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ఆపరేషన్స్) డా. ఎన్. నర్సింహులు, డైరెక్టర్ (ఫైనాన్స్) చక్రపాణి, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) వి. శివాజీ, డైరెక్టర్ (హెచ్‌ఆర్‌అండ్ ఫైనాన్స్) శ్రీ కృష్ణారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి చీఫ్ ఇంజనీర్, హెచ్‌ఆర్ విభాగం అధిపతి బిక్షపతి, కార్పొరేట్ కార్యాలయ ఉన్నతాధికారులు, ఉద్యోగులు మరియు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రాణం ఉన్నంతవరకు బీఆర్ఎస్‌తో కలవను

- షోకాజు నోటీసు లేకుండానే పార్టీ నుంచి పంపించారని ఆవేదన
- రాబోయే ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వస్తామని ధీమా
- బీసీలకు 50 శాతం రిజర్వేషన్ల కోసం పోరాడతామని ప్రకటన
- కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రాదని జోస్యం

**హైదరాబాద్, సిరి న్యూస్:**

తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కల్వకుంట్ల కవిత, బీఆర్ఎస్ పార్టీతో భవిష్యత్తులో కలిసి పనిచేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఒక మీడియా ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆమె, "ప్రాణం ఉన్నంత వరకు బీఆర్ఎస్‌తో కలిసి పనిచేయను" అని సంచలన వ్యాఖ్యలు చేశారు. కుటుంబ సభ్యులతో వ్యక్తిగత సంబంధాలు వేరని, రాజకీయాలు వేరని ఆమె తేల్చి చెప్పారు. అయితే, బీఆర్ఎస్‌ను అధికారంలోకి రాకుండా చేయడం తమ సిద్ధాంతం కాదని కూడా అన్నారు.

పార్టీ నుంచి తనను బహిష్కరించిన తీరుపై ఆమె తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఎటువంటి షోకాజు నోటీసు ఇవ్వకుండానే తనను పార్టీ నుంచి పంపించేశారని, సస్పెన్షన్‌కు ఏడాది ముందు నుంచే తనను పక్కన పెట్టారని ఆరోపించారు. అయినప్పటికీ, నైతిక విలువలకు కట్టుబడి తానే ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశానని గుర్తుచేశారు. తన తండ్రి కేసీఆర్‌ను తాను ఎన్నడూ ఎదిరించలేదని ఆమె పేర్కొన్నారు.

తన నూతన పార్టీకి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని, రాబోయే ఎన్నికల్లో విజయం సాధించి అధికారంలోకి వస్తామని కవిత ధీమా వ్యక్తం చేశారు. "మాది ఆర్ట్ మూవీ కాదు, కమర్షియల్ మూవీ. నేను గెలవకపోతే ఇంకెవరు గెలుస్తారో తెలియదు" అని వ్యాఖ్యానించారు. తన తండ్రి కేసీఆర్ తరహాలోనే తాను కూడా సరికొత్త చరిత్ర సృష్టిస్తానని ధీమాగా చెప్పారు.

సామాజిక న్యాయం, లౌకికవాదమే తమ పార్టీ ప్రధాన ఎజెండా అని ఆమె వెల్లడించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలను కేవలం ఓటు బ్యాంకుగానే వాడుకుంటున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీల సంక్షేమాన్ని విస్మరిస్తున్నారని విమర్శించారు. బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు సాధించేందుకు ఢిల్లీ వేదికగా పోరాటం చేస్తామని పిలుపునిచ్చారు. ఇప్పటికే 100 రోజుల్లోనే 42 నియోజకవర్గాల్లో పార్టీ కమిటీల నిర్మాణాన్ని పూర్తి చేశామని ఆమె వివరించారు.



# ఇండోనేసియాలో భారీ భూకంపం

- ఫ్లోరెస్ ద్వీపంలో 7.7 తీవ్రతతో ప్రకంపనలు
- భూమికి కేవలం 10 కిలోమీటర్ల లోతులో కేంద్రం
- ప్రకంపనల ధాటికి ఇద్దరు వ్యక్తులు మృతి
- తీర ప్రాంతాలకు అత్యవసర సునామీ హెచ్చరికలు
- 6.1 తీవ్రతతో సంభవించిన వరుస ప్రకంపనలు
- భయంతో ఇళ్లను వదిలి కొండ ప్రాంతాలకు పరుగు
- ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించిన అధికారులు



**హైదరాబాద్, సిరి న్యూస్:**

ఇండోనేసియా దేశంలో శనివారం తెల్లవారుజామున భారీ భూకంపం సంభవించి తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 5:58 గంటల సమయంలో ఫ్లోరెస్ ప్రాంతంలో ఈ భూకంప ప్రకంపనలు వచ్చాయని అమెరికా జియోలాజికల్ సర్వే ధ్రువీకరించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత ఏకంగా 7.7గా నమోదైంది. అత్యంత భారీ తీవ్రతతో భూమి కంపించడంతో నిద్రలో ఉన్న ప్రజలు తీవ్ర భయాందోళనతో ఇళ్ల నుంచి వీధుల్లోకి పరుగులు తీశారు.

ఈ విపత్తులో భూకంప కేంద్రం భూమి ఉపరితలం నుంచి కేవలం 10 కిలోమీటర్ల లోతులోనే ఉందని శాస్త్రవేత్తలు గుర్తించారు. లోతు తక్కువగా ఉండటం వల్ల ఉపరితలంపై ప్రకంపనల తీవ్రత చాలా ఎక్కువగా కనిపించింది. ఈ దుర్ఘటనలో ప్రాథమిక సమాచారం ప్రకారం ఇద్దరు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. తూర్పు నుసా తెంగారా ప్రావిన్స్‌లోని ఎండే నగరానికి ఉత్తరవాయువ్య దిశలో సుమారు 68 కిలోమీటర్ల దూరంలో సముద్ర ప్రాంతంలో ఈ భూకంప కేంద్రం కేంద్రీకృతమైనట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి.

భూకంప తీవ్రత భారీగా ఉండటంతో ఇండోనేసియా ప్రభుత్వం తక్షణమే అప్రమత్తమై పలు తీర ప్రాంతాలకు సునామీ హెచ్చరికలు జారీ చేసింది. తూర్పు నుసా తెంగారా, పశ్చిమ నుసా తెంగారా, దక్షిణ సులవేసి, ఆగ్నేయ సులవేసి ప్రావిన్సుల పరిధిలోని తీరప్రాంత ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని అధికారులు ఆదేశించారు. సముద్ర తీరాలు, బీచ్‌లు, నదీ పరివాహక ప్రాంతాలకు ఎవరూ వెళ్లవద్దని, ప్రమాద సంకేతాలను గమనించి వెంటనే ఎత్తైన సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని అత్యవసర హెచ్చరికలు పంపారు.

ప్రధాన భూకంపం సంభవించిన కొద్ది సమయానికే ఆ ప్రాంతంలో వరుసగా పలు ఉపప్రకంపనలు చోటుచేసుకున్నాయి. వీటిలో ఒక ప్రకంపన రిక్టర్ స్కేలుపై 6.1 తీవ్రతతో నమోదు కావడం ప్రజలను మరింత భయాందోళనకు గురిచేసింది. ఒకదాని వెనుక ఒకటిగా భూమి కంపించడంతో ఫ్లోరెస్ ద్వీపవాసులు తీవ్ర భయకంపితులయ్యారు. సునామీ భయంతో వందలాది కుటుంబాలు తమ ఇళ్లను వదిలేసి రాత్రికే రాత్రి ఎత్తైన కొండ ప్రాంతాలకు కాలినడకన తరలివెళ్లాయి. భూకంప ధాటికి పలు ప్రాంతాల్లో భవనాలు, మౌలిక వసతులు తీవ్రంగా దెబ్బతిన్నాయి. సిక్కా ప్రాంతానికి చెందిన స్థానిక నివాసి యోహన్నా ఎంబు మాట్లాడుతూ, భూకంపం కారణంగా అనేక నిర్మాణాలు పగుళ్లు బారిన పడ్డాయని, మౌమెరేలోని పెల్నీ పోర్ట్ టెర్మినల్ వద్ద ఉన్న ప్యాసింజర్ వెయిటింగ్ రూమ్ ఒక్కసారిగా కూలిపోవడాన్ని తాను చూశానని చెప్పారు. అలాగే స్థానిక ఆసుపత్రి ఉద్యోగి లూకాస్ లోటార్ మాట్లాడుతూ, భూకంపం రాగానే రోగులు, ఆసుపత్రి సిబ్బంది అందరూ ప్రాణాలు కాపాడుకోవడానికి వీధుల్లోకి పరుగులు తీశారని ఆందోళన వ్యక్తం చేశారు.

సునామీ ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో ఇండోనేసియా వాతావరణ, శీతోష్ణస్థితి, భూభౌతిక శాస్త్ర సంస్థ తీరప్రాంత ప్రజలకు ప్రత్యేక మార్గదర్శకాలను జారీ చేసింది. సునామీ హెచ్చరికలను అధికారికంగా ఉపసంహరించేంత వరకు తీరప్రాంతాల వైపు ఎవరూ వెళ్లకూడదని విజ్ఞప్తి చేసింది. సముద్రంలో అలల తీవ్రతను, మట్టాల్లో వచ్చే మార్పులను అత్యాధునిక అలల కొలమాన పరికరాల ద్వారా అధికారులు క్షణక్షణమూ పర్యవేక్షిస్తున్నారు.

భౌగోళికంగా ఇండోనేసియా దేశం 17 వేలకు పైగా ద్వీపాలతో కూడుకుని పసిఫిక్ మహాసముద్రంలోని అత్యంత ప్రమాదకరమైన "రింగ్ ఆఫ్ ఫైర్" ప్రాంతంలో విస్తరించి ఉంది. ఈ ప్రాంతంలో అగ్నిపర్వతాలు, భూగర్భ ఫాల్ట్ లైన్లు ఎక్కువగా ఉండటం వల్ల తరచూ తీవ్రమైన భూకంపాలు, అగ్నిపర్వత విస్ఫోటనాలు సంభవిస్తూ ఉంటాయి. గతంలో కూడా ఇక్కడ సంభవించిన భూకంపాలు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. చరిత్రలో 1992 డిసెంబర్‌లో ఫ్లోరెస్ ద్వీపం సమీపంలోనే 7.0 తీవ్రతతో వచ్చిన భూకంపం ధాటికి విరుచుకుపడిన భయంకర సునామీ వల్ల సుమారు 2,500 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. అలాగే గతేడాది కూడా 6.9 తీవ్రతతో భారీ భూకంపం సంభవించి ఆస్తి, ప్రాణ నష్టాలను మిగిల్చింది. నిరంతరం ఇలాంటి ప్రకృతి విపత్తులు సంభవిస్తుండటంతో ఇండోనేసియా ప్రజలు తీవ్ర భయాందోళనల మధ్య జీవనం సాగిస్తున్నారు.

## దేశవ్యాప్తంగా పూర్తి వందేమాతరం గీతం ఆలాపన ఆనందదాయకం

### ప్రధాని మోదీకి బీజేపీ కృతజ్ఞతలు.

**రామాయంపేట, ఆగస్టు 15 (సిరి న్యూస్)**

భారత స్వాతంత్ర్య స్ఫూర్తికి ప్రతీకగా నిలిచిన వందేమాతరం గీతాన్ని పూర్తి రూపంలో ఆలపించాలనే నిర్ణయం దేశవ్యాప్తంగా అమలులోకి రావడం ఆనందదాయకమని భారతీయ జనతా పార్టీ నాయకులు పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో వందేమాతరం గీతానికి ఉన్న చారిత్రక ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేసేలా సుమారు మూడు నిమిషాల పాటు పూర్తి గీతాన్ని ఆలపించే కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. పార్లమెంట్‌లో ఆమోదం పొందిన పూర్తి వందేమాతరం గీతాన్ని చరణాలతో సహా ఆలపించడం దేశభక్తి భావాన్ని బలపరుస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా GO Rt No.1177, GAD ద్వారా మూడు నిమిషాల పాటు వందేమాతరం గీతాన్ని ఆలపించేలా ఉత్తర్వులు జారీ చేయడం స్వాగతించదగ్గ విషయమని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ కలలుగన్న దేశభక్తి, జాతీయ ఐక్యత స్ఫూర్తితో పూర్తి వందేమాతరం గీతాన్ని దేశవ్యాప్తంగా ఆలపించడం ప్రతి భారతీయుడికి గర్వకారణమని, ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ తరపున ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి హృదయపూర్వక కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు, జిల్లా ఉపాధ్యక్షులు తీగల శ్రీనివాస్ గౌడ్, రామాయంపేట మున్సిపల్ కమిషనర్ శంకర్ గౌడ్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల శేఖర్, పట్టణ అధ్యక్షులు శీలం అవినాష్ రెడ్డి, మండల అధ్యక్షులు నవీన్ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి అనిల్, యువ మోర్చా నాయకులు బాసం అనిల్, వెంకట్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## జీడిమెట్ల గ్రామంలో జెండా ఎగరవేసిన భారత్ సింహ రెడ్డి



**పేట్-బషీరాబాద్.ఆగష్టు.15(సిరీ న్యూస్).**

80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని 132 డివిజన్ జీడిమెట్ల గ్రామంలో డివిజన్ అధ్యక్షులు జోగిని రాజు ఏర్పాటు చేసిన జెండా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి జెండాను ఎగరవేసి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ వేడుకల్లో డివిజన్ నాయకులు బలరాం.అరవింద్. నాగేష్. గణేష్. సతీష్. మధు. యశ్వంత్ రవీందర్.గంగాధర్.సోనీ.శ్రీకాంత్. దీపిక.తదితరులు పాల్గొన్నారు.

## 80 అడుగుల జాతీయ జెండా ప్రదర్శన



**పటాన్ చెరు,ఆగస్టు 15, (సిరి న్యూస్):**

శనివారం నాడు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక మైత్రి గ్రౌండ్ లో నిర్వహించిన నియోజక వర్గ స్థాయి పరేడ్ లో జిన్నారం మండల పరిధి లోని కొడకంచి ఉన్నత పాఠశాల విద్యార్థులు 80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా 80 అడుగుల జాతీయ జెండా ప్రదర్శన చేశారు. దానికి తోడు మార్చ్ ఫాస్ట్ పరేడ్, సాంస్కృతిక కార్యక్రమాలు కూడ నిర్వహించారు. అందులో పాల్గొన్నందుకు స్థానిక పటాన్ చెరువు నియోజకవర్గం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేతుల మీదుగా జ్ఞాపిక , పది వేలు నగదును బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొడకంచి విద్యార్థులు అందుకున్నారు. ఈ కార్య క్రమానికి గైడ్ టీచర్ గా తెలుగు భాషోపాధ్యాయుడు, కవి మొగలిమాల వ్యవహరించారు.

## శాఖపురంలో వైద్యశిబిరం

- గ్రామస్థులకు వైద్య పరీక్షలు
- పాఠశాల విద్యార్థులకు కిట్ బ్యాగ్ అందజేత

**నల్లగొండ, ఆగస్ట్15, సిరి న్యూస్:**



నల్లగొండ జిల్లా శాఖపురంలో సత్యం పౌండేషన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న మొత్తం 26 మంది విద్యార్థులకు సత్యం చారిటబుల్ ఫౌండేషన్ ద్వారా ఈ ఆగస్ట్ 15 స్వతంత్ర దినోత్సవం రోజున ప్రతి ఒక్క విద్యార్థికి ఒక విద్యార్థి కిట్ అందజేశారు. ఈ కార్యక్రమం తరువాత పాఠశాల ఆవరణలో సత్యం చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత అత్యాధునిక న్యూరో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపు లో మొత్తం 130 మంది కి పైన మెదడు మరియు నరాల సంబంధిత అనుభవజ్ఞులైన ప్రముఖ నల్గొండ వైద్యులు డాక్టర్ డి.ఈశ్వర్ మరియు వారి పారా మెడికల్ బృందం చేత వైద్య పరీక్షలు చేశారు. ఈ క్యాంపు ద్వారా సుమారు రెండు వేల రూపాయల పైబడిన మెదడు మరియు నరముల పనితీరు అత్యాధునిక వైద్య సహాయం, మెదడు మరియు నరాల పరీక్షలు అంతేగాక ఉచిత మందులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చేకూరి సూర్యనారాయణ, ఉప సర్పంచ్ వల్లపుదాసు సోమమ్మ , కార్యదర్శి సైదులు, ప్రధానోపాధ్యాయుడు పామ్పాటి శ్రీనివాసులు, వార్డ్ మెంబర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**మెదక్ ఆగస్టు 15 సిరి న్యూస్**

మెదక్ విద్యుత్ సూపరిండెంట్ కార్యాలయంలో 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. దేశభక్తి, జాతీయ ఐక్యతను చాటుతూ అధికారులు, ఉద్యోగులు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ నారాయణ నాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండాకు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపిస్తూ దేశభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా సూపరింటెండింగ్ ఇంజనీర్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనేది ఎంతో మంది మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితమని గుర్తు చేశారు. దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన స్వాతంత్ర్య సమర యోధుల సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. వారి త్యాగాల స్ఫూర్తితో దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విద్యుత్ శాఖ ప్రజలకు నిరంతరాయంగా విద్యుత్ సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది సేవలను అభినందించారు. ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు ఉద్యోగులు మరింత అంకితభావంతో పనిచేయాలని సూచించారు. వినియోగదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించి శాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కార్యాలయ ఆవరణలో దేశభక్తి వాతావరణం నెలకొంది. జాతీయ జెండా రెపరెపలాడుతుండగా అధికారులు,



ఉద్యోగులు గౌరవ వందనం సమర్పించారు. జాతీయ ఐక్యత, సమగ్రత, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన విధి నిర్వహణకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులు సూచించారు. దేశ ప్రగతికి ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమని, ప్రజలకు అందించే సేవల్లో నిబద్ధత, పారదర్శకత, సమయపాలన పాటించాలని పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు శాఖకు సంబంధించిన పనులను వేగంగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా విధులు నిర్వహించడమే స్వాతంత్ర్య సమరయోధులకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. కార్యక్రమంలో మెదక్ సర్కిల్‌కు చెందిన అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒకరికొకరు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. దేశభక్తి, జాతీయ ఐక్యత, క్రమశిక్షణను చాటుతూ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

# ప్రభుత్వ పాఠశాలకు ఆదర్శం...ఆదిరెడ్డి కుటుంబం.

**కొంపల్లి.ఆగష్టు.15(సిరి న్యూస్).**

కొంపల్లి ప్రభుత్వ పాఠశాలకు ఆదిరెడ్డి కుటుంబం నాడు ఆదర్శంగా నిలిచిందని ప్రధానోపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేసారు.80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ కొంపల్లి 288 డివిజన్ నూతన అధ్యక్షులు ఆదిరెడ్డి మోహన్ రెడ్డి పాల్గొని తన సోదరులు నాటి సర్పంచ్ బాల్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలకు చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు.పాల్గొన్న మోహన్ రెడ్డి.మరియు ప్రశాంత్ గౌడ్.అన్నారం గోపాల్ రెడ్డి.షేక్



ఇబ్రహీం.చల్ల గోపాల్ రెడ్డిలను పాఠశాల సిబ్బంది శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మోహన్ రెడ్డి మాట్లాడుతూ నాడు మా సోదరులు బల్ రెడ్డి సర్పంచ్ గ ఉన్నపుడు పాఠశాల అభిహృది బంగారు భావితరాల భవిష్యత్తు విద్యార్థులకు ఇక్కడి నుండే ప్రారంభం అవుతుందని తాను కూడా ఇదే పాఠశాలలో విద్యను అభ్యసించి ఈరోజు ఇదే పాఠశాల్లో సన్మానం చేసుకోవం గర్వ కారణంగా ఉందని విద్యార్థిని విద్యార్థులు కూడా మంచి చదువులను అభ్యసించి ఉన్నత స్థాయిలో ఉంటూ తనకు దక్కిన గౌరవాన్ని ప్రతి ఒక్కరు పొందాలని విద్యార్థులకు సూచనలు చేసారు.పాఠశాలో నెలకొన్న చిన్న చిన్న సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని రేవంత్ రెడ్డి పరిపాలనలో విద్యకు ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతుందని కొనియాడారు.ఎన్నడూ లేని విధంగా రేవంత్ సర్కారులో పాఠశాలలు అభివృదికి నోచుకుంటున్నాయని తెలిపారు.పాఠశాల ఆవరణలో ఉన్న ట్రాన్స్ ఫార్మర్ ఇబ్బందిగా ఉందని ఉపాధ్యాయులు చెప్పడంతో వెంటనే స్పందించిన నాయకులు చర్యలు తీసుకుంటామని తొలిగించే విధంగా విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.

## కొంపల్లి ప్రభుత్వ పాఠశాలలో క్రీడా దుస్తువులు పంపిణీ చేసిన సంకల్ప్ ఫౌండేషన్

**కొంపల్లి.ఆగష్టు.15(సిరి న్యూస్).**

స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా సంకల్ప్ ఫౌండేషన్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు పెద్దబుద్దుల సతీష్ సాగర్ ఆధ్వర్యంలో కొంపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు క్రీడా దుస్తువులు పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా సతీష్ సాగర్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అనే నినాదాన్ని నమ్ముతూ ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా గత కొన్ని సంవత్సరాలుగా సంకల్ప్ ఫౌండేషన్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ద్వారా కొంపల్లి ప్రైమరీ పాఠశాల విద్యార్థులకు ఉచిత బ్యాగ్స్,షూస్,పుస్తకాలు,క్రీడ వస్తువులు మరియు క్రీడా దుస్తువులు అందిస్తున్నామని అన్నారు. ఈ చిన్నారులు భవిష్యత్తులో గొప్ప స్థానంలో ఉండాలని మనసారా కోరుకుంటూ ఈ అవకాశం కల్పించిన పాఠశాల సిబ్బందికి ధన్యవాదాలు



తెలిపారు. కార్యక్రమంలో అనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందం సంకల్ప్ ఫౌండేషన్ అధ్యక్షులు సతీష్ సాగర్ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ ఉపాధ్యక్షులు మహేందర్ సాగర్, స్థానిక నాయకులు, మహేశ్వర్ రెడ్డి, శ్రీకాంత్, తిరుపతి, సందీప్, లక్ష్మణ్, మహేందర్, రాజేష్, మనోజ్, సాయి, భాను సాగర్, ఆస్కాని సతీష్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మడిదలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- గ్రామగ్రామాన రెపరెపలాడిన జాతీయ జెండా
- ప్రధాన కార్యాలయాలు, పాఠశాలలు, యువజన సంఘాలు, కుల సంఘాల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ



**గుమ్మడిదల, ఆగస్టు 15 (సిరి న్యూస్):**

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గుమ్మడిదల మండలంతో పాటు గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని వివిధ గ్రామాల్లో శనివారం జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ప్రధాన వీధులు, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, వివిధ సంఘాల కార్యాలయాల వద్ద జాతీయ జెండాలను ఆవిష్కరించి స్వాతంత్ర్య సమర యోధులను స్మరించుకున్నారు. మండల రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ పరమేశం జాతీయ జెండాను ఆవిష్కరించగా, మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం వద్ద ఎంపీడీఓ ఉమాదేవి జెండాను ఎగురవేశారు. గుమ్మడిదల మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, పీఏసీఎస్ కార్యాలయం వద్ద చైర్మన్ నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి, మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద విద్యాశాఖ అధికారి పోలీనా జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాలను ఆవిష్కరించి విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. విద్యార్థులు దేశభక్తి నినాదాలు చేస్తూ, దేశభక్తి గీతాలు ఆలపిస్తూ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. మండలంలోని గ్రామ పంచాయతీల వద్ద సర్పంచులు, వివిధ యువజన సంఘాల ఆధ్వర్యంలో సంఘాల అధ్యక్షులు, గ్రామాల్లోని వివిధ కుల సంఘాల కార్యాలయాల వద్ద ఆయా సంఘాల అధ్యక్షులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. గ్రామాల్లోని ప్రధాన కూడళ్లు, వీధులు జాతీయ జెండాలతో అలంకరించడంతో ఎటుచూసినా దేశభక్తి భావం వెల్లివిరిసింది. చిన్నారులు, యువత, మహిళలు, వృద్ధులు పెద్ద సంఖ్యలో వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాకు గౌరవం తెలిపారు. పలు ప్రాంతాల్లో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతాలు, ప్రసంగాలు నిర్వహించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాడిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. దేశ అభివృద్ధిలో ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని, ఐక్యత, సమగ్రతను కాపాడుతూ దేశ పురోగతికి కృషి చేయాలని సూచించారు.

# నగదు ప్రోత్సాహకం విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంచుతుంది.

### బాయ్స్ హై స్కూల్ హెచ్ఎం శిరీష

**పెద్ద శంకరంపేట, ఆగస్టు 15, (సిరి న్యూస్):**

శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ పదవ తరగతి విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంచేందుకు చేపట్టిన మిషన్ టెన్త్ క్లాస్ కార్యక్రమం అభినందనీయమని పెద్ద శంకరంపేట బాయ్స్ హై స్కూల్ హెచ్ఎం శిరీష అన్నారు, స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె చేతుల మీదుగా మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పి.శశికాంత్, కే.అభిలాష్ లకు ఒక్కరికి పదివేల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లైఫ్ ఇన్సూరెన్స్ వంటి కార్పోరేట్ సంస్థలు గ్రామీణ స్థాయి విద్యార్థులకు సైతం పుస్తకాలు అందించడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది దయానంద్, సుదీర్, సత్యకుమార్, లక్ష్మణ్, హన్మండ్లు, లైఫ్



ఇన్సూరెన్స్ యూనిట్ మేనేజర్ పూర్ణచందర్, డెవలప్మెంట్ ఆఫీసర్లు కుమ్మరి మల్లేశం, భరత్ రెడ్డిలు పాల్గొన్నారు.

# గీతంలో ఉత్సాహంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు







### ఆకట్టుకున్న కవాతు, సాంస్కృతిక కార్యక్రమాలు

**పటాన్ చెరు, ఆగస్టు 15, (సిరి న్యూస్):**

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని గాంధీజీ విగ్రహం వద్ద 80 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం దేశభక్తితో, ఉత్సాహంగా, ఉద్వేగంతో జరుపుకున్నారు. ఈ వేడుకలు దేశానికి, దాని గొప్ప స్వేచ్ఛా వారసత్వానికి ఉత్సాహభరితమైన నివాళిగా విద్యార్థులు, ఉన్నతాధికారులు,అధ్యాపకులు, సిబ్బందిని ఒకచోట చేర్చాయి. వందేమాతరం జాతీయ గీతం ఆలపించడంతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, 'జన గణ మన' జాతీయ గీతాన్ని ఆలపించారు. గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, సభికులను ఉద్దేశించి ప్రసంగించారు. స్వాతంత్ర్యం తరువాత



ఎదుర్కొన్న సవాళ్ల నుంచి భారతదేశం సాధించిన గణనీయమైన పురోగతి, వివిధ రంగాలలో పెరుగుతున్న స్వావలంబన వరకు సాగిన అద్భుతమైన ప్రయాణాన్ని ఆయన ఈ సందర్భంగా వివరించారు. ఆర్థిక స్వాతంత్ర్యం సాధించడం ఒక ముఖ్యమైన జాతీయ లక్ష్యంగా మిగిలి ఉందన్నారు. ఆవిష్కరణలు, పరిశోధనలు, వ్యవస్థాపకత ద్వారా యువతరం తమ వంతు సహకారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు. దేశ నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్లి, మరింత బలమైన, ఆర్థికంగా స్వయం సమృద్ధి గల భారతదేశం కోసం కృషిచేయాలని ఆయన విద్యార్థులను కోరారు. ఈ వేడుకలలో క్రమశిక్షణ, అంకితభావం, జాతీయ భావనను ప్రదర్శిస్తూ ఎన్.సి.సి. క్యాడెట్లు, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు, విశ్వవిద్యాలయ భద్రతా సిబ్బంది ఒక లాంఛనప్రాయ కవాతు నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా,కళాకృతి స్టూడెంట్స్ క్లబ్ వారి శాస్త్రీయ నృత్య ప్రదర్శన, భద్రతా సిబ్బంది దేశభక్తి గేయాలకు చేసిన నృత్యాలు ఆహూతులను అలరించి, పండుగ వాతావరణాన్ని మరింత పెంచాయి. వేడుకలలో భాగంగా, విశ్వవిద్యాలయానికి అంకితభావంతో సేవలందించిన భద్రతా సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. క్రమశిక్షణ, నాయకత్వం, దేశ సేవ పట్ల నిబద్ధతకు నిదర్శనంగా, ఈ కార్యక్రమంలో ఎన్.సి.సి. క్యాడెట్ల ర్యాంక్ ప్రదానోత్సవం కూడా జరిగింది. స్టూడెంట్ లైఫ్ బృందం నిర్వహించిన ఈ వేడుకలు అల్పాహారంతో ముగిశాయి. ఈ కార్యక్రమం స్వేచ్ఛ, ఐక్యత, దేశభక్తి, బలమైన భారతదేశ నిర్మాణానికి సామూహిక బాధ్యత వంటి విలువలతో పాల్గొన్నవారిని ఉత్తేజపరిచింది.

# పటాన్ చెరు లో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా







- ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు
- జాతీయ జెండాను ఎగర వేసిన ఎమ్మెల్యే జిఎంఆర్
- అందరి సహకారంతో అభివృద్ధిలో అగ్రగామిగా పటాన్ చెరు నియోజకవర్గం.

**పటాన్ చెరు , ఆగస్టు 15 (సిరి న్యూస్):**

ప్రజల సహకారం..సమష్టి కృషితో పటాన్ చెరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళ్తున్నామని స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. 80వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకుని పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జిహెచ్ఎంసి కార్యాలయం, ఎంపీడీవో, ఎమ్మార్వో, వివిధ సంక్షేమ సంఘాల కార్యాలయాల తో పాటు, మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన పంద్రాగస్టు వేడుకల్లో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాలను ఎగురవేశారు. ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక, మార్చ్ ఫాస్ట్ కార్యక్రమాలు అందరిని అలరించాయి. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ..మినీ ఇండియా గా పేరుందిన పటాన్ చెరు లో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తూ, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్యను అందించేలా పటాన్ చెరు లో ప్రాథమిక పాఠశాల నుండి పీజీ కళాశాల వరకు ఆంగ్లం, తెలుగు మాధ్యమాల్లో విద్యను అందించడం జరుగుతుందన్నారు. పాలిటెక్నిక్ కళాశాల సైతం విద్యార్థులకు అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై ఎంతో నమ్మకంతో వారి భవిష్యత్తు కోసం కష్టపడుతున్నారని అన్నారు. నమ్మకాన్ని ఎక్కడా వమ్ము చేయకుండా విద్యార్థులు క్రమశిక్షణతో, పట్టుదలతో చదువుకోవాలని సూచించారు. విద్యతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అన్నారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. క్రమం తప్పకుండా క్రీడల్లో పాల్గొనడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవచ్చన్నారు. స్థానిక స్థాయి నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదిగే అవకాశాలు క్రీడల ద్వారా లభిస్తాయని, ప్రతిభ కలిగిన క్రీడాకారులు ప్రపంచ వేదికపై దేశానికి, రాష్ట్రానికి, తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. స్వాతంత్ర్య సమర



యోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని యువత దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.

**క్రీడాకారుడికి 50 వేల రూపాయల ప్రోత్సాహక బహుమతి**

పటాన్ చెరు పట్టణానికి చెందిన నర్రా వీరస్వామి ఇటీవల శ్రీలంకలో జరిగిన బాడ్మింటన్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సందర్భంగా.. ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా 50వేల రూపాయల ప్రోత్సాహం గా బహుమతి అందించి అభినందనలు తెలిపారు. అనంతరం స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మార్చ్ ఫాస్ట్, సాంస్కృతిక కార్యక్రమాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పాఠశాలలకు మూడు లక్షల 80 వేల రూపాయల సొంత నిధులతో నగదు బహుమతులు అందజేశారు. యువజన వికాస సమితి ఆధ్వర్యంలో 80 అడుగుల జాతీయ జెండాతో ప్రత్యేక పరేడ్ అందరిని ఆకర్షించింది. మార్చ్ ఫాస్ట్ విభాగంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు ప్రథమ బహుమతి, మంజీరా హై స్కూల్ కు ద్వితీయ బహుమతి, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కి తృతీయ బహుమతి లభించింది. సాంస్కృతిక కార్యక్రమాల విభాగంలో శాంతినికేతన్ ఉన్నత పాఠశాలకు ప్రథమ బహుమతి, జిల్లా పరిషత్ హై స్కూల్ పటాన్ చెరు కు ద్వితీయ బహుమతి, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కు తృతీయ బహుమతి లభించింది. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, యువజన సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు, క్రీడాకారులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# అసమానతల నిర్మూలనే అసలైన స్వేచ్ఛ

- బడుగులకు న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం
- మహనీయుల ఆశయాలకు అనుగుణంగా రేవంత్ పాలన
- నీలం మధు ముదిరాజ్
- చిట్కుల్ లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..
- పాల్గొన్న నీలం. మధు.

**పటాన్ చెరు, ఆగస్టు 15, (సిరి న్యూస్):**

దేశంలో ఆర్థిక, సామాజిక, రాజకీయ అసమానతలు పూర్తిగా తొలగిపోయినప్పుడే భారత్ నిజమైన ప్రగతి బాటలో పయనిస్తుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ తెలిపారు. శనివారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్‌లోని ఎస్సీ కాలనీ, మాల బస్తి, అంగన్వాడి కేంద్రం, దుర్గమ్మ గుడి సమీపం, ముదిరాజ్ కాలనీ, గొల్ల కురుమ యాదవ సంఘం, వార్డు కార్యాలయం, పల్లె దవకాన, చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద, పలు కాలనీలలోని జాతీయ జెండా ఆవిష్కరణ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని, స్థానిక ఎన్.ఎం.ఆర్ క్యాంపు కార్యాలయంలో మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ, వలస పాలన నుంచి దేశానికి స్వేచ్ఛను సాధించిపెట్టిన కాంగ్రెస్ పార్టీ, నేడు బడుగు, బలహీన వర్గాల ఆర్థిక వికాసానికి, సామాజిక భద్రతకు ప్రాధాన్యమిస్తూ పాలన సాగిస్తోందని కొనియాడారు. సామాజిక అసమానతలను రూపుమాపేందుకు విద్యా, వైద్య, ఉపాధి రంగాల్లో ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిందని ఆయన వివరించారు. బడుగు వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యనందించేందుకు ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నెలకొల్పడంతో పాటు స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాల ద్వారా యువతకు సాంకేతిక నైపుణ్య శిక్షణ అందిస్తున్నారని పేర్కొన్నారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు 'మహాలక్ష్మి ' పథకం ద్వారా రూ. 500 కే గ్యాస్ సిలిండర్, 'గృహ జ్యోతి' కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ , 'రాజీవ్ ఆరోగ్యశ్రీ' ఉచిత వైద్య పరిమితిని రూ. 10 లక్షలకు పెంచడం ద్వారా ప్రతీ పేద కుటుంబానికి కొండంత అభయం లభించిందని తెలిపారు. నేడు సంగారెడ్డి కేంద్రంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూతన డిజిటల్ రేషన్ కార్డులను ప్రవేశపెట్టనున్నారని ఈ రేషన్ కార్డుల ద్వారా సంక్షేమ ఫలాలు



నేరుగా అర్హులకు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే 'రాజీవ్ యువ వికాసం' ద్వారా యువత స్వయం ఉపాధి సాధించడానికి రుణాలు, రాయితీలు లభిస్తున్నాయని వివరించారు. మహనీయులు కలలు కనిన సమానత్వ ప్రాతిపదికన, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతోందని, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ ప్రతి ఒక్కరూ ఆర్థికంగా ఎదగడమే నాటి స్వాతంత్ర్య పోరాట యోధులకు ఇచ్చే నిజమైన నివాళి అని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పేటలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**పెద్ద శంకరంపేట, ఆగస్టు 15, (సిరి న్యూస్):**

మండల కేంద్రంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం, పోలీస్‌స్టేషన్, వ్యవసాయ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కళాశాలలు, పాఠశాలల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలు నిర్వహించారు. ఆయా శాఖల అధికారులు జెండా ఆవిష్కరించి ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## జయభేరి హౌస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జెండా పండుగ



**కొంపల్లి.ఆగష్టు.15(సిరి న్యూస్).**

288 డివిజన్ కొంపల్లి సర్కిల్ జయభేరి కాలనీలోని జయభేరి హౌస్ వెల్ఫేర్ అస్సోసియేషన్ ఆధ్వర్యంలో 80వ స్వతంత్ర వేడుకలు జయభేరి పార్క్ హౌస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు శ్రీ అన్నపూర్ణ రాజరాజేశ్వర స్వామి దేవాలయ కమిటీ సభ్యులు కలిసి ఏర్పాటు చేసిన జెండా కార్యక్రమంలో వారు పాల్గొని జెండా ఎగరవేశారు.అనంతరం వారు మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్రం వచ్చాక ప్రతి ఒక్కరం స్వేచ్ఛగా బ్రతుకుతున్నామని ప్రతి ఒక్క భారతీయుడు దేశం గర్వించేలా ఉన్నత శిఖరాలను అధిగమిస్తూ భారతజాతి ఐక్యతను కాపాడుకోవాలని తెలిపారు.ఎందరో త్యాగఫలితమే మనకు ఈ స్వాతంత్రం అని కొనియాడారు.ఈవేడుకల్లో కాలనీవాసులు. యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బెస్ట్ ఫైర్ ఫైటర్ గా నేరెళ్ల నరేష్

### 80వ స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం




**రామాయంపేట, ఆగస్టు 15 (సిరి న్యూస్)**

అగ్నిమాపక శాఖలో విశిష్ట సేవలు అందిస్తున్న రామాయంపేట ఫైర్‌స్టేషన్ ఫైర్‌ఫైటర్ నేరెళ్ల నరేష్‌కు 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బెస్ట్ ఫైర్‌ఫైటర్ అవార్డు లభించింది. జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ప్రతిభాసింగ్, జిల్లా మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎమ్మెల్యే మైనపల్లి రోహిత్ రావు చేతుల మీదుగా నరేష్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణ కోసం రామాయంపేట ఫైర్‌స్టేషన్ పరిధిలో అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ, అత్యవసర సమయాల్లో సమర్థవంతంగా సేవలందించినందుకు ఆయనను ఈ అవార్డుకు ఎంపిక చేశారు. విధి నిర్వహణలో చూపిన నిబద్ధత, సేవా స్ఫూర్తికి ఈ గుర్తింపు నిదర్శనంగా నిలిచింది. ఈ అవార్డు తనకు మరింత బాధ్యతను, ఉత్సాహాన్ని అందించిందని నేరెళ్ల నరేష్ తెలిపారు. ప్రజల ఆస్తులు, ప్రాణాల రక్షణే లక్ష్యంగా భవిష్యత్తులోనూ మరింత అంకితభావంతో విధులు నిర్వర్తిస్తానని పేర్కొన్నారు. తన సేవలకు లభించిన ఈ గౌరవం మరింత స్ఫూర్తినిచ్చిందన్నారు. నరేష్‌కు అవార్డు లభించడంపై సహచర సిబ్బంది, కుటుంబ సభ్యులు, స్థానికులు అభినందనలు తెలిపారు.

## వెంకటాపూర్ ఆర్ గ్రామంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..

- మహనీయుల త్యాగాలు మరువలేని.
- గ్రామ సర్పంచ్ వెంకుగారి ఉమా సంజీవరెడ్డి.

**రామాయంపేట, ఆగస్టు 15 (సిరి న్యూస్)**



రామాయంపేట మండలం వెంకటాపూర్ (ఆర్) గ్రామంలో సర్పంచ్ యెంకుగారి ఉమా సంజీవరెడ్డి ఆధ్వర్యంలో 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.స్వతంత్ర పోరాటంలో పాల్గొన్న అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ నివాళులు అర్పించారు.అనంతరం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆటల పోటీల్లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ బహుమతులు ప్రముఖ వ్యాపారవేత్త కిషన్ రెడ్డి అందించారు,ఈ కార్యక్రమంలో సర్పంచ్ యెంకుగారి ఉమా సంజీవరెడ్డి తో పాటు ఉప సర్పంచ్ అనురాధ నరేశ్,వార్డు సభ్యులు రేవతి గట్టయ్య,తాడె సునీల్,పుర స్వామి,కవిత చిరంజీవి,నాగరాణి రాజాగౌడ్,రాచపల్లి ఎల్లయ్య,అక్షిత సంతోష్ కుమార్ ,పంచాయతీ సెక్రటరీ యాదగిరి,కారోబార్ రత్నం,మాజీ ఉపసర్పంచ్ కొమ్మగల్ల క్రిష్ణ,కాంగ్రెస్ నాయకులు బండారి కిషన్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు...

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**వెల్దుర్తి,ఆగస్టు 15,(సిరి న్యూస్):**

వెల్దుర్తి పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధులు, జాతీయ నాయకుల వేషధారణలో పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు. గత విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి, రెండో, మూడో స్థానాల్లో నిలిచిన విద్యార్థులను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. విద్యార్థుల విద్యాభివృద్ధిని ప్రోత్సహించేందుకు వెల్దుర్తి గ్రామ వాస్తవ్యుడు, పారిశ్రామికవేత్త శ్రీ నాలచెరువు రమేశ్ గౌడ్ ప్రథమ స్థానంలో నిలిచిన జి. అక్షయ కు రూ.20,000, ద్వితీయ స్థానంలో నిలిచిన ఎస్.మేఘన కు రూ.15,000, తృతీయ స్థానంలో నిలిచిన ఆర్.లిప్సిక కు రూ.10,000 నగదు బహుమతులను అందజేశారు. అదేవిధంగా ఇంటర్ మొదటి సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన శ్రీచరణ్ కు రూ.5,000 చొప్పున నగదు ప్రోత్సాహకాన్ని అందించారు. విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత ఫలితాలు సాధించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య , ఉపాధ్యాయులు వెంకటస్వామి, శ్రీనివాసరావు, నరసింహారెడ్డి, చార్లెస్, విజయ్ కుమార్, ఖదీర్ పాషా, అర్చన, అమూల్య, జయసుధ, నవనీత, శైలజ, ఆకాంక్షించారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆదర్శ్, ఉప సర్పంచ్, శ్రవణ్ కుమార్, నాయకులు పాల్గొన్నారు

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.



**రామాయంపేట, ఆగస్టు 15 (సిరి న్యూస్)**

80 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రామాయంపేట పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంపై జాతీయ జెండా త్రివర్ణ పతాకాన్ని భారతీయ జనతా పార్టీ రామాయంపేట పట్టణ అధ్యక్షులు శీలం అవినాష్ రెడ్డి ఎగురవేశారు.

ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు, ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి చింతల శేఖర్, రామాయంపేట కౌన్సిలర్ శంకర్ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి అక్కల అనిల్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి నరేందర్ చారి, బీజేపీ సీనియర్ నాయకులు, మాజీ పట్టణ అధ్యక్షులు భానుచందర్, నాయకులు దోమకొండ రాములు, ఎల్లం గౌడ్, సిద్ధ రాములు, దామోదర్ రావు, మహిళా మోర్చా నాయకురాలు లావణ్య, పట్టణ అధ్యక్షులు కన్నయ్య, కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షులు నాగరాజు, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు నిమ్మల సామి, పట్టణ ఉపాధ్యక్షులు బాసం అనిల్, బీజేపీ నాయకులు సంతోష్, నితిన్, సందీప్, సతీష్ రావు, యువమోర్చా నాయకులు నరేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామాయంపేట ఉమ్మడి మండలంలోని భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## మారుమూల ప్రాంతాల్లో మిన్నంటిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.

- పర్వతాపూర్ గ్రామ సర్పంచ్ తార్య నాయక్. దంతపల్లి సర్పంచ్ బాలరాజు లక్ష్మాపూర్ సర్పంచ్ నవీన్ గౌడ్ కాట్రియాల సర్పంచ్ స్రవంతి రాజు ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు.



**రామాయంపేట, ఆగస్టు 15 (సిరి న్యూస్)**

రామాయంపేట మండలంలోని మారుమూల ప్రాంతాలైన దంతపల్లి పర్వతాపూర్ లక్ష్మాపూర్ కాట్రియాల గ్రామాల్లో 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. దంతపల్లి పర్వతాపూర్ కాట్రియాల లక్ష్మాపూర్ గ్రామాల సర్పంచ్ బాలరాజు, తార్య నాయక్, స్రవంతి రాజు గుప్తా,నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో కార్యక్రమాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా దేశానికి స్వాతంత్రం వచ్చిన మహనీయులకు ఘనంగా నివాళులు అర్పించారు. పర్వతపూర్ ప్రాథమిక పాఠశాల లో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు విద్యార్థుల నృత్యాలతో అట పాటలతో ఘనంగా జరుపుకోవటం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్తా ర్యానాయక్, పాఠశాల ప్రధానోపాధ్యారాలు చంధన మాధవి, ఉప సర్పంచు ఈశ్వర్ ,వార్డు సభ్యుడు లక్ష్మణ్ రాజమణి మాజి సర్పంచులు స్వామి, రవీందర్, vo దేవమణి డీలర్ సంతోష. సురేందర్ సంతోష్ కుమార్ చెన్న స్వామి లింగం గ్రామస్థులు పాల్గొన్నారు.

## కొంపల్లిలో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**కొంపల్లి.ఆగష్టు.15(సిరి న్యూస్).**

80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కొంపల్లి 288వ డివిజన్ లోని శ్రీనివాస్ కొంపల్లి.శ్రీనివాస్ నగర్ కాలనీ.సాయికృప అపార్ట్మెంట్.వేణు సాయి.ఉమామహేశ్వర కాలనీ.అవని గార్డెన్.జయభేరి కాలనీలలో అక్కడి కాలనీ అధ్యక్షులతో కలసి జాతీయ జెండాను కులమతాలకు అతీతంగా ఎగరవేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ముందుగా కొంపల్లి కూడలి వద్ద ఏర్పాటు చేసిన జెండా కార్యక్రమానికి బీజేపీ పార్టీ మేడ్చల్ జిల్లా నూతన అధ్యక్షులు గిరివర్ధన్ రెడ్డి.ఉపాధ్యక్షులు స్థానిక మాజీ కౌన్సిలర్ ఆదిరెడ్డి రాజిరెడ్డి.కొంపల్లి పట్టణ అధ్యక్షులు సతీష్ సాగర్.శివాజీ రాజ్.శంకర్ నాయక్ మరియు నాయకులతో కలిసి జెండాను ఎగరవేశారు.అనంతరం సాయికృప అపార్ట్మెంట్ లోని అక్కడి బి.ఆర్.ఎస్.సీనియర్ నాయకులు స్థానిక మాజీ కౌన్సిలర్ సువర్ణ-కృష్ణ సాగర్ ఆధ్వర్యంలో నిర్వహించిన జెండాను మాజీ మున్సిపల్ చెర్మన్ సన్న శ్రీశైలం యాదవ్.అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి.వేణు.లక్ష్మణ్ మరియు నాయకులతో కలిసి ఎగరవేశారు.ఉమామహేశ్వర కాలనిలో మేడ్చల్ జిల్లా లేబర్ సెల్ అధ్యక్షులు కందాడి సుదర్శన్ రెడ్డి.మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కాలనీవాసులతో కలిసి జెండా పండుగను జరుపుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్రం వచ్చాక ప్రతి ఒక్కరం స్వేచ్ఛగా బ్రతుకుతున్నామని ప్రతి ఒక్క భారతీయుడు దేశం గర్వించేలా ఉన్నత శిఖరాలను అధిగమిస్తూ భారతజాతి ఐక్యతను కాపాడుకోవాలని తెలిపారు.ఎందరో త్యాగఫలితమే మనకు ఈ స్వాతంత్రం అని కొనియాడారు.ఈవేడుకల్లో కాలనీవాసులు పలు పార్టీల సీనియర్ నాయకులు కార్యకర్తలు యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలను ప్రశ్నిస్తారని ముందస్తు అరెస్ట్






- సీఎం పర్యటన నేపథ్యంలో గుమ్మడిదలలో బీఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్ల ముందస్తు అరెస్టు
- ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలీస్ స్టేషన్ లో నిర్బంధం
- ప్రజా సమస్యలను పరిష్కరించాలని అడగడం నేరమా : మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్
- ప్రశ్నించే గొంతులను అరెస్టులతో ఆపలేరు: బీఆర్ఎస్ నేత చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి

**గుమ్మడిదల, ఆగస్టు 15 (సిరి న్యూస్):**

ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారం కోసం ప్రశ్నించడం తమ బాధ్యత అని, ప్రశ్నించే గొంతులను ముందస్తు అరెస్టులతో అణచి వేయడం సరికాదని గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తారనే కారణంతో నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం ప్రభుత్వ అణచివేత వైఖరికి నిదర్శనమని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం సంగారెడ్డి జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో గుమ్మడిదల మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు ప్రజా సమస్యలను ప్రస్తావించే అవకాశం ఉందన్న సమాచారంతో పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి, కౌన్సిలర్లు చక్రపాణి, రాజశేఖర్, సంజీవరెడ్డి కుమార్ గౌడ్ మురళి, పార్టీ ముఖ్య నాయకులు శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రామ్ రెడ్డి, సూర్యనారాయణ, శేఖర్ రెడ్డి, మహేష్, ఫయాజ్ లను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకుని గుమ్మడిదల పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం అనంతరం వారిని పోలీసులు పోలీస్‌స్టేషన్‌కు తరలించడంతో కొంతసేపు అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. తమను ముందస్తుగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకులు పోలీస్‌స్టేషన్ వద్ద ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను ప్రశ్నించడం ప్రజాస్వామ్యంలో ప్రతి ప్రజాప్రతినిధి, రాజకీయ నాయకుడి బాధ్యత అని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం, వాటి పరిష్కారం కోసం అధికారులను ప్రశ్నించడం తమ బాధ్యత అన్నారు. ప్రజల సమస్యలపై ప్రశ్నిస్తారనే అనుమానంతోనే ముందస్తుగా అరెస్టులు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. ప్రజల గొంతుకగా నిలిచే నాయకులను పోలీసుల ద్వారా అడ్డుకోవడం సమస్యకు పరిష్కారం కావని అన్నారు. ప్రజా సమస్యలను లేవనెత్తడం మా బాధ్యత. ప్రశ్నించే గొంతులను అరెస్టులతో అణచివేయలేరని అన్నారు. ప్రజల కోసం ప్రశ్నిస్తాం. ప్రజల కోసం పోరాడుతాం అంటూ నినాదాలు చేశారు. ముఖ్యమంత్రి సంగారెడ్డి పర్యటన ముగిసిన అనంతరం వారిని పోలీసులు స్టేషన్ నుంచి విడుదల చేశారు.

## మెదక్ సర్కిల్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ క్రీడా పోటీలు

**మెదక్ ఆగస్టు 15 సిరి న్యూస్**



స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మెదక్ సర్కిల్ కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా ముగిశాయి. క్రికెట్, బ్యాడ్మింటన్‌తో పాటు క్యారం, రన్నింగ్, లెమన్ & స్పూన్, మ్యూజికల్ చైర్స్ తదితర పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో మెదక్ జిల్లా పరిధిలోని ఉద్యోగులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. క్రికెట్ పోటీలలో తూఫాన్ జట్టు విజేతగా, రామాయంపేట సబ్-డివిజన్ జట్టు రన్నర్‌గా నిలిచాయి. బ్యాడ్మింటన్ పోటీలలో విజేతలు, రన్నర్లతో పాటు మహిళల విభాగంలో నిర్వహించిన క్యారం, రన్నింగ్, లెమన్ స్పూన్, మ్యూజికల్ చైర్స్ తదితర పోటీలలో విజయం సాధించిన క్రీడాకారులకు మెదక్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ నారాయణ నాయక్ మరియు డివిజనల్ ఇంజనీర్ రామేశ్వర స్వామి గారి చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా SE నారాయణ నాయక్ మాట్లాడుతూ, క్రీడలు కేవలం గెలుపు–ఓటములకు మాత్రమే పరిమితం కాకుండా ఉద్యోగుల్లో ఐక్యత, స్నేహభావం, క్రమశిక్షణ, ఆరోగ్యకరమైన పోటీ తత్వం, క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఇటువంటి క్రీడా కార్యక్రమాలు ఉద్యోగుల్లో నూతన ఉత్సాహాన్ని, పరస్పర సోదరభావాన్ని పెంపొందించడంతో పాటు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ఏర్పరచడంలో ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించడంలో మెదక్ స్పోర్ట్స్ కౌన్సిల్ సభ్యులు అశోక్, నాగేష్, సంగయ్య, కరణ్, పృధ్వీరాజ్, శరత్, నవీన్ తదితరులు కీలకంగా వ్యవహరించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన అధికారులు, ఉద్యోగులు, క్రీడాకారులకు స్పోర్ట్స్ కౌన్సిల్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## వీరుల త్యాగాలకు మాధవరం వందనం..

- కూకట్‌పల్లి నియోజకవర్గమంతా స్వాతంత్ర్య వేడుకలు..
- జాతీయ పతాక ఆవిష్కరణలో మాధవరం కృష్ణారావు..
- వీరుల త్యాగాలను స్మరించిన ఎమ్మెల్యే..

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 15 ( సిరి న్యూస్ ):**



స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే దేశానికి స్వేచ్ఛ లభించిందని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం ఉదయం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే శిబిర కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన జెండా వందన కార్యక్రమాల్లో పాల్గొని దేశభక్తిని చాటారు. కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్ 1లోని గాంధీ విగ్రహం, శేషాద్రినగర్ సామాజిక భవనం, హెచ్‌ఏఎల్ కాలనీ డబుల్ రోడ్డు, హైదర్‌నగర్ ప్రధాన రహదారిలోని బస్తీ దవాఖాన సమీపం, మూసాపేట గూడ్స్ రోడ్డు లారీ సంఘాల వద్ద, బాలాజీనగర్ డివిజన్ ఆంజనేయనగర్‌లో జరిగిన జెండా వందన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయుల త్యాగాలను ప్రతి భారతీయుడు స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. వారి త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని అన్నారు. జాతీయ పతాకం దేశ గౌరవం, ఐక్యత, సమగ్రతకు ప్రతీక అని పేర్కొన్నారు. కుల, మత, ప్రాంత భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ దేశ ఐక్యతను కాపాడేందుకు కృషి చేయాలని కోరారు. యువతలో దేశభక్తి భావాన్ని పెంపొందించి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, ఆశయాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు..

# కూకట్‌పల్లిలో మువ్వన్నెల జెండా రెపరెపలు..

- జెండావిష్కరణలతో కూకట్‌పల్లిలో దేశభక్తి వెల్లువ..
- పలు ప్రాంతాల్లో బండి రమేష్ జెండావిష్కరణ..
- స్వాతంత్ర్య సమరయోధులకు ఘన నివాళి..
- భారీగా తరలివచ్చి దేశభక్తి చాటిన కాంగ్రెస్ శ్రేణులు..






**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 15 ( సిరి న్యూస్**

కూకట్‌పల్లి నియోజకవర్గంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశభక్తి నినాదాలు, జాతీయ జెండాల రెపరెపల మధ్య ఘనంగా జరిగాయి. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్ పలు ప్రాంతాల్లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొని జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ప్రతి ప్రాంతంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. అల్లాపూర్, మోతీనగర్, ప్రశాంతినగర్, కూకట్‌పల్లి దేశాల్, కూకట్‌పల్లి దయార్‌గూడ, కేపీహెచ్‌బీ రోడ్ నంబర్ 1, భారత్‌నగర్ మార్కెట్, కైతలాపూర్‌లోని కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, బాలానగర్, ఓల్డ్ బోయినపల్లి, హస్మత్‌పేట్, కేపీహెచ్‌బీ ఫోరం మాల్ సమీపంలో జరిగిన కార్యక్రమాలకు బండి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను అర్పించిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు. దేశ సమైక్యత, ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ విలువలను కాపాడేందుకు ప్రజలంతా ఐక్యంగా ముందుకు సాగాలని బండి రమేష్ పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే నేడు దేశ ప్రజలు స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నారని తెలిపారు. వారు కలలుగన్న సమానత్వం, సామాజిక న్యాయం, అభివృద్ధి సాధించే దిశగా ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. యువత దేశ భవిష్యత్తుపై దృష్టి సారించి ప్రజాస్వామ్య విలువలను కాపాడేలా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో జరిగిన ఈ వేడుకలు జాతీయభావాన్ని చాటిచెప్పేలా సాగాయి. కార్యక్రమాల సందర్భంగా నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో ఆయా ప్రాంతాల్లో పండుగ వాతావరణం నెలకొంది. మహిళా కాంగ్రెస్ నాయకులు, యువ కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు..

# మంబాపూర్ విద్యార్థులకు దాతల చేయూత

- పాఠశాలకు కంప్యూటర్, ప్రింటర్ బహూకరణ
- విద్యార్థులకు ప్లేట్లు, స్టీల్ వాటర్ బాటిల్లు
- శ్రీనివాస్ గౌడ్ తండ్రి మారగోని యాదయ్య గౌడ్ జ్ఞాపకార్థం సేవా కార్యక్రమం



**గుమ్మడిదల , ఆగస్టు 15 (సిరి న్యూస్):**

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంబాపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పలు రకాల సామగ్రిని బహూకరించారు. గుమ్మడిదల మండల పరిధిలోని మంబాపూర్ గ్రామ శివారులోని ఓ రిసార్ట్ అధినేత శ్రీనివాస్ గౌడ్ తండ్రి మారగోని యాదయ్య గౌడ్ జ్ఞాపకార్థం శనివారం కుటుంబ సభ్యులు పాఠశాల విద్యార్థుల విద్యాభ్యాసానికి ఉపయోగపడేలా కంప్యూటర్, ప్రింటర్‌ను పాఠశాలకు అందజేశారు. అంతేకాకుండా పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం కింద భోజనం చేసే విద్యార్థుల కోసం 70 ప్లేట్లు, 70 స్టీల్ వాటర్ బాటిళ్లను బహుమతిగా అందించారు. దాతల కుటుంబ సభ్యుల చేతుల మీదుగా విద్యార్థులకు ఈ సామగ్రిని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు దాత కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందించడం అభినందనీయమని గ్రామస్తులు పేర్కొన్నారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి రావడంతో పాటు, ఇలాంటి సేవా కార్యక్రమాలు పాఠశాలలపై సమాజంలో మరింత బాధ్యతను పెంపొందిస్తాయని అన్నారు.

**దాతల సహకారం అభినందనీయం**

పాఠశాల అభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం ఎంతో విలువైనదని పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్‌కుమార్ అన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు కంప్యూటర్, ప్రింటర్‌తో పాటు అవసరమైన ఇతర సామగ్రిని అందించడం పాఠశాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి సేవా కార్యక్రమాలు చేపడుతున్న దాత కుటుంబ సభ్యులకు పాఠశాల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భాస్కర్, ఉపసర్పంచ్ ప్రవీణఅశోక్ చారి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ గంగా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్‌కుమార్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, మాజీ సర్పంచులు, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రామచంద్రాపురం మండలంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు








- పలు ప్రాంతాల్లో జాతీయ జెండా ఆవిష్కరణ..
- ఆకట్టుకున్న మార్చ్‌పాస్ట్, సాంస్కృతిక కార్యక్రమాలు

**రామచంద్రాపురం, ఆగస్టు 15 (సిరి న్యూస్):**

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రామచంద్రాపురం మండలంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలు ప్రభుత్వ కార్యాలయాలు, కాలనీలు, పాఠశాలలు, సంస్థల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. బీహెచ్ఈఎల్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వై. శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, సిఐఎస్ఎఫ్ సిబ్బంది, విద్యార్థుల మార్చ్‌పాస్ట్, ఫైర్ డ్రిల్, నైపుణ్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విశిష్ట సేవలందించిన ఉద్యోగులను సర్టిఫికెట్లు, జ్ఞాపికలతో సత్కరించారు. బీఆర్ఎస్ పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి పలు ప్రాంతాల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రామచంద్రాపురం జీహెచ్ఎంసీ కార్యాలయంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డితో కలిసి జెండా ఆవిష్కరించారు. పలు పాఠశాలలు, కాలనీలు, సొసైటీ కార్యాలయాలు, మహిమా హాస్పిటల్స్‌లో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తాజా మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ ఓల్డ్ రామచంద్రాపురంలోని పాత సీఎంసీ కార్యాలయంలో జెండా వందనంలో పాల్గొన్నారు. అనంతరం బీసీ బాలికల వసతి గృహం, ఎస్సీ బస్తీ ఎంపీపీఎస్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. తెల్లాపూర్‌లోని పటాన్‌చెరు సీఎంసీ సర్కిల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మాజీ కౌన్సిలర్ కొల్లూరి భరత్, చిలకమారి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. రామచంద్రాపురం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సరస్వతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, మహనీయుల పోరాటాలు, త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు.



# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**ఝరాసంఘం, ఆగష్టు15(సిరిన్యూస్ )**



ఝరాసంగం మండలంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశభక్తి, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు మహనీయులు చేసిన పోరాటం, త్యాగాలను ఈ సందర్భంగా వక్తలు గుర్తుచేశారు. వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాలతో ఆకట్టుకున్నారు. పాఠశాలల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువత, మహిళలు, వివిధ సంఘాల నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వెల్దుర్తి లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**వెల్దుర్తి,ఆగస్టు 15 (సిరి న్యూస్ ):**

వెల్దుర్తి మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో శనివారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లోనూ పాఠశాలల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాల ఆవిష్కరించి పిల్లలకు మిఠాయిలు పంచారు. వెల్దుర్తి గ్రామపంచాయతీలో సర్పంచ్ ఆదర్శ్, ఎంపీడీవో కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్, మండల రెవెన్యూ కార్యాలయంలో తాహ సిల్దార్ విజయలక్ష్మి , మిగతా కార్యాలయాలలో అధికారులు జాతీయ పతాకాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులను స్మరించుకున్నారు.

# వెల్దుర్తి మండల కేంద్రానికే తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను కేటాయించాలని మంత్రి కి వినతి



**వెల్దుర్తి,ఆగస్టు 15, ( సిరి న్యూస్ ):**

వెల్దుర్తి మండలానికి మంజూరైన తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను వెల్దుర్తి మండల కేంద్రంలోనే ఏర్పాటు చేయాలని శనివారం మంత్రి వివేక్ ను కలిసి వెల్దుర్తి మండల నాయకులు గ్రామ సర్పంచ్ ఆదర్శ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. వెల్దుర్తి మండల కేంద్రంలో పాఠశాలకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండటంతో పాటు, అనువైన స్థలం కూడా సిద్ధంగా ఉందని మంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అని గ్రామ సర్పంచ్ తెలిపారు. ప్రస్తుతం వెల్దుర్తి మండల కేంద్రంలో గ్రామ ప్రజలు యువకులు చేపడుతున్న నిరసనలు, రిలే నిరాహార దీక్షల గురించి కూడా మంత్రికి మండల యువ నాయకులు వివరించారు. ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుని ఉన్నతాధికారులతో మాట్లాడి వెల్దుర్తి ప్రజలకు న్యాయం చేయాలని మంత్రిని కోరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దండెం ఆదర్శ్, హస్తల్ పూర్ సర్పంచ్ నరసింహారెడ్డి, ఓబిసి మోర్చా ఉపాధ్యక్షుడు శేఖర్ గౌడ్, శ్రీనివాస్, నవీన్,చందు, ముకుందం, పవన్, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ విద్యార్థులకు నగదు బహుమతి..

**జోగిపేట,ఆగస్టు 15, (సిరి న్యూస్ ):**

అందోల్ మండల పరిధిలోని కన్‌సాన్‌పల్లి ఉన్నత పాఠశాలలో 202526 వార్షిక పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులకు నగదు ప్రోత్సహకాలు అందజేశారు. ఉసిరికపల్లి నిహారిక మొదటి ర్యాంకు సాధించగా, చెక్రాల సుమిత్ర ద్వితీయ, దేవునూరి స్నేహిత తృతీయ స్థానాల్లో నిలువగా ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సహం అందజేస్తానని గ్రామ బిఆర్ఎస్ యువ నాయకులు నోమన్నగారి ధీరజ్‌రెడ్డి ఇచ్చిన హామి మేరకు శనివారం స్వాతంత్ర వేడుకల సందర్భంగా మొదటి బహుమతి రూ.5వేలు, రెండవ బహుమతి రూ.2 వేలు, తతీయ బహుమతి రూ.వేయి చొప్పున ముగ్గురు విద్యార్థులకు అందజేశారు.రూ.వేయి చొప్పున అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులను ప్రోత్సహించడం పట్ల ధీరజ్‌రెడ్డిని గ్రామస్తులు అభినందించారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించడమే లక్ష్యం

- వార్డు సభ్యులు లీలావతిఆగేష్
- పాఠశాల విద్యార్థులకు షూలు అందజేత

**గుమ్మడిదల, ఆగస్టు 15 (సిరి న్యూస్):**

మంబాపూర్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు గ్రామపంచాయతీ 8వ వార్డు సభ్యురాలు లీలావతి ఆగేష్ షూలను అందజేశారు. గుమ్మడిదల మండల పరిధిలోని మంబాపూర్ ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా లీలావతిఆగేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించడంతో పాటు, వారి అవసరాలను గుర్తించి తనవంతు సహకారం అందించాలనే ఉద్దేశంతో షూలను అందజేసినట్లు తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ ఉన్నత లక్ష్యాలను సాధించి, భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు చదువుతో పాటు అవసరమైన సౌకర్యాలు, వస్తువులు అందుబాటులో ఉంటే వారు మరింత ఉత్సాహంగా విద్యను అభ్యసించే అవకాశం ఉంటుందని ఆమె పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల సంక్షేమానికి తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ప్రోత్సహిస్తూ షూలను అందజేసిన లీలావతి ఆగేష్‌ను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు అభినందించారు. ప్రజాప్రతినిధులు, దాతలు ముందుకు వచ్చి విద్యార్థులకు అండగా నిలవడం అభినందనీయమని పేర్కొన్నారు.

## త్రివర్ణ రెపరెపలు.. స్వాతంత్ర్య సంబరాలు..

- కూకట్ పల్లి పలు డివిజన్లలో మిన్నంటిన దేశభక్తి..
- ఓల్డ్ బోయిన్ పల్లి, హస్మత్ పేట్ లో 30కిపైగా ప్రాంతాల్లో జెండాల జాతర..
- బాలానగర్, ఫతేనగర్ లో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు..






**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 15 ( సిరి న్యూస్ ):**

దేశవ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంబరాన్నంటుతున్న వేళ, మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కూకట్ పల్లి నియోజకవర్గంలోని ఓల్డ్ బోయిన్ పల్లి, బాలానగర్, ఫతేనగర్ డివిజన్లలో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాలు అత్యంత వైభవంగా, దేశభక్తి ఉప్పొంగే వాతావరణంలో జరిగాయి. బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, స్థానికులు వేలాదిగా పాల్గొని ఈ వేడుకలను జయప్రదం చేశారు..

**ఓల్డ్ బోయిన్ పల్లి, హస్మత్ పేట్ డివిజన్లు..**

ఓల్డ్ బోయిన్ పల్లి బీఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ ప్రత్యేక చొరవతో డివిజన్ మొత్తం స్వయంగా పర్యటిస్తూ, ఏకంగా 30కి పైగా ప్రాంతాల్లో జాతీయ జెండాలను ఎగురవేసి అందరి ప్రశంసలు అందుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం, గ్రీన్ వుడ్ పాఠశాల, మాస్టర్ మైండ్, మేస్త్రి సంఘం కార్యాలయం, ఆర్ ఆర్ నగర్, వృద్ధాశ్రమాలు, ప్రియదర్శిని హోటల్ ఆటో స్టాండ్, శ్రీసాయి ఎంక్లేవ్, హెచ్ ఏఎల్ పార్క్, హెచ్ ఏఎల్ పార్క్ ఆటో స్టాండ్, శంకర్ ఎంక్లేవ్, మైత్రివనం కాలనీ, గౌరీ నగర్ సమాజ మందిరం, పీవీ ఎంక్లేవ్ సమాజ మందిరం, సమతా నగర్ సమాజ మందిరం, వెస్లీ టీచర్స్ కాలనీ, ఎల్ బీ నగర్, హనుమాన్ దేవాలయం, ఫ్రెండ్స్ కాలనీ, మల్లికార్జున్ కాలనీ సీనియర్ సిటిజన్ కమిటీ హాల్, భగత్ సింగ్ ఆటో స్టాండ్, బృందావన్ కాలనీ, శాంతినికేతన్ కాలనీ, కార్ యూనియన్ డ్రైవర్ల సంఘం, సెంట్రింగ్ కార్యాలయం, ఆనంద్ కాలనీ, ఎస్సీ బస్తీ, మాల బస్తీ, కేవన్ జీ మోటార్స్, హస్మత్ పేట్ ఎస్సీ బస్తీ, గంగపుత్ర సంఘం, చెవిటి–మూగ పాఠశాల, లైన్ స్టోన్ కాలనీ తదితర ప్రాంతాల్లో జెండాలు రెపరెపలాడించి, స్థానికులతో కలిసి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నర్సింహ యాదవ్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన వీర సమరయోధులను స్మరించుకోవడం ప్రతి పౌరుని కర్తవ్యమని అన్నారు. దేశభక్తి, ఐక్యత, అభివృద్ధి స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని, మతం, కులం, ప్రాంతం అనే బేధాలను మరచి అందరూ ఒక్కటిగా నిలవాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవం కేవలం ఒక వేడుక మాత్రమే కాదని, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ఇజాజ్, డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్, కార్యదర్శి హరినాథ్, గడ్డం నర్సింగ్ రావు, ఖదీర్, లలిత గౌడ్, దేవి, ఖాటూన్, పద్మ, ఉమతో పాటు సీనియర్ మహిళా నాయకులు, కార్యకర్తలు, యువత భారీ సంఖ్యలో పాల్గొని వేడుకలకు జోష్ నిచ్చారు..

**బాలానగర్ డివిజన్లో స్వాతంత్ర్య సంబరాలు..**

బాలానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి వినాయక నగర్ లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలకు శ్రీకారం చుట్టారు. అనంతరం బాలానగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలు, బస్తీల సంఘ సభ్యుల ఆహ్వానం మేరకు డివిజన్ మొత్తం పర్యటించి, వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అని అన్నారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుతూ ప్రజల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవం దేశభక్తి, బాధ్యత, సేవాభావాన్ని మరింత పెంపొందించే సందర్భమని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో బాలానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, కాలనీ, బస్తీల సంఘ సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు..

**ఫతేనగర్ డివిజన్లో దేశభక్తి వెల్లువ..**

ఫతేనగర్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలు, బస్తీల్లో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఫతేనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం అందరితో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించి దేశభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా సతీష్ గౌడ్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ, దేశ సమగ్రతను, సార్వభౌమత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడిపై ఉందని, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, కాలనీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జెండా ఆవిష్కరణ అనంతరం మిఠాయిలు పంచి, దేశభక్తి గీతాలతో వాతావరణం మొత్తం భక్తి ఉత్సాహంగా మారింది. యువతకు స్ఫూర్తినింపే విధంగా ఈ కార్యక్రమాలు నిర్వహించడం విశేషంగా నిలిచింది. ఈ విధంగా కూకట్ పల్లి నియోజకవర్గం అంతటా బీఆర్ఎస్ నేతల ఆధ్వర్యంలో జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశభక్తి భావాన్ని మరింత పెంపొందిస్తూ, ఐక్యతా సందేశాన్ని చాటిచెప్పాయి..

# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలి

- యూనిఫాం అంటే కేవలం ఉద్యోగం కాదు.. బాధ్యతతో కూడిన సేవా.
- ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా ముందుగా చేరేది పోలీసులే.
- మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్.

**మెదక్ఆ గష్టు,15(సిరి న్యూస్)**



మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఐపీఎస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ..దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో మహనీయులు, స్వాతంత్ర్య సమరయోధులు తమ ప్రాణాలను త్యాగం చేశారని తెలిపారు. వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, వారి ఆశయాల నుంచి స్ఫూర్తి పొంది దేశ అభివృద్ధి, ప్రగతిలో తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. సమాజంలో ఎలాంటి ఘటన జరిగినా ముందుగా సంఘటనా స్థలానికి చేరుకుని ప్రజలకు రక్షణ, సహాయ సహకారాలు అందించేది పోలీసులేనని అన్నారు. అత్యవసర, క్లిష్ట పరిస్థితుల్లో పోలీసు సిబ్బంది రెస్క్యూ టీమ్‌లా ముందుండి ప్రజలకు అండగా నిలుస్తారని తెలిపారు.పోలీసు యూనిఫాం అంటే కేవలం ఉద్యోగం కాదు.. అది బాధ్యత, సేవ. ప్రజలకు, సమాజానికి సేవ చేయాల్సిన బాధ్యత," అని అదనపు ఎస్పీ అన్నారు. సమాజంలో నేరాల స్వభావం వేగంగా మారుతోందని తెలిపారు. గతంలో వామపక్ష తీవ్రవాదం వంటి సవాళ్లు ప్రధానంగా ఉండగా.. ప్రస్తుతం సైబర్ నేరాలు, డ్రగ్స్, ఆహార కల్తీ వంటి కొత్త తరహా నేరాలు, సవాళ్లు సమాజాన్ని ఎదుర్కొంటున్నాయని అన్నారు. మారుతున్న నేరాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నారని తెలిపారు.ప్రజలు పోలీసులకు సహకరించాలని, నేరాల నివారణలో భాగస్వాములు కావాలని అదనపు ఎస్పీ పిలుపునిచ్చారు. అనుమానాస్పద కార్యకలాపాలు, సైబర్ మోసాలు లేదా డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం తమ దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీలు ప్రసన్న కుమార్, సుభాష్ చంద్రబోస్, ఇన్‌స్పెక్టర్లు మహేష్, రాజశేఖర్ రెడ్డి, కృష్ణమూర్తి, సందీప్ రెడ్డి, ఆర్ఐలు శైలేందర్, రామకృష్ణ, ఎస్ఐలు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రామాయంపేట పీఏసీఎస్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

- రైతుల సంక్షేమం కోసమే సహకార సంఘాలు
- పీఏసీఎస్ ఛైర్మన్ బాదే చంద్రం

**.రామాయంపేట, ఆగస్టు 15 (సిరి న్యూస్)**

రామాయంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పీఏసీఎస్ ఛైర్మన్ బాదే చంద్రం జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు.ఈ సందర్భంగా బాదే చంద్రం మాట్లాడుతూ.. ఎందరో స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు దేశం కోసం చేసిన త్యాగాలు, వారు చూపిన స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. దేశ స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడంతో పాటు దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, రైతుల సంక్షేమంతోనే దేశ ప్రగతి మరింత వేగవంతమవుతుందని పేర్కొన్నారు.రైతుల సంక్షేమమే సహకార సంఘాల ప్రధాన లక్ష్యమని ఆయన వివరించారు. పీఏసీఎస్ ద్వారా రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు తదితర వ్యవసాయ సేవలను అందించడంతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ కార్యక్రమాలను రైతులకు చేరువ చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. రైతులకు వ్యవసాయ అవసరాల కోసం సహకార సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని చెప్పారు. రైతులు పీఏసీఎస్ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భవిష్యత్తులో కూడా రైతులకు మరింత మెరుగైన సేవలు అందించేలా సంఘాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుట్టి విజయలక్ష్మి , మాజీ మున్సిపల్ ఛైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్టి యాదగిరి, పిఎసిఎస్ సీఈవో పుట్టి నర్సింలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లె రామచంద్ర గౌడ్, రమేష్ రెడ్డి, కంభంపాటి విప్లవ కుమార్, పిఎసిఎస్ ఉద్యోగులు పిట్ల శ్రీనివాస్, బట్టి రమేష్ తో పాటు పలువురు ఉన్నారు.



# అకెనపల్లిలో స్వాతంత్ర్య వేడుకల సందడి..

- అకెనపల్లిలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు..
- జెడ్పీ పాఠశాలలో సందడిగా సంబరాలు..
- ప్రతిభావంతులకు రూ.2 వేల ప్రోత్సాహకం..
- విద్యార్థుల ప్రతిభకు పెద్దల అభినందనలు..

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 15 (సిరి న్యూస్)**



అకెనపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తిని చాటారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్థుల సందడితో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుధమల్ల వెంకటి, బెల్లంపల్లి సర్పంచుల మండల వేదిక అధ్యక్షుడు జాడి మహేష్, మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ధరణి సత్యనారాయణ, గ్రామ పెద్దలు పాల్గొని విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత పెంపొందించాల్సిన అవసరాన్ని వివరించారు.

**పదో తరగతి ప్రతిభకు నగదు ప్రోత్సాహం..**

స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించే ఉద్దేశంతో తెలుగు ఉపాధ్యాయుడు సురేష్, అధ్యాపకుడు సంబంధిత విభాగంలో 100కు 99, 96, 95 మార్కులు సాధించిన విద్యార్థులకు రూ.2 వేల చొప్పున నగదు బహుమతులు అందజేశారు. విద్యార్థుల ప్రతిభకు గుర్తింపుగా నగదు బహుమతులు అందించడం పట్ల తల్లిదండ్రులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. చదువులో ప్రతిభ కనబరిచే విద్యార్థులను ప్రోత్సహిస్తే మరింత ఉన్నత స్థాయికి ఎదిగే అవకాశం ఉంటుందని పలువురు పేర్కొన్నారు.

**ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు..**

అకెనపల్లి పాఠశాలలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జాతీయ భావాన్ని చాటుతూ విద్యార్థులు నిర్వహించిన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ప్రతిభను గుర్తించి బహుమతులు అందించడం వేడుకలకు మరింత ప్రత్యేకతను తీసుకొచ్చింది. స్వాతంత్ర్య స్ఫూర్తితో పాటు విద్యార్థుల ప్రతిభకు ప్రోత్సాహం అందించిన అకెనపల్లి పాఠశాల వేడుకలు గ్రామంలో చర్చనీయాంశంగా మారాయి..

# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి

- నందిగామ సర్పంచ్ ఎల్లగొని విక్రంగౌడ్
- నందిగామలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- స్వతంత్ర వేడుకల్లో పాల్గొన్న నందిగామ సర్పంచ్ ఎల్లగొని విక్రంగౌడ్

**పటాన్‌చెరు, ఆగస్టు 15, (సిరి న్యూస్):**



పటాన్‌చెరు మండలం నందిగామ గ్రామంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో సర్పంచ్ ఎల్లగొని విక్రంగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ జెండాకు వందనం చేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సామాజిక అవగాహన కల్పించే స్కిట్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు తమ ప్రతిభను చాటుతూ ఉత్సాహంగా కార్యక్రమాల్లో పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు. సర్పంచ్ విక్రంగౌడ్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే దేశభక్తి, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలను అలవర్చుకుని భవిష్యత్తులో దేశ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతాలు, సామాజిక అంశాలపై అవగాహన కల్పించే స్కిట్లను సర్పంచ్ విక్రమ్ గౌడ్ అభినందించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు పాఠశాలల్లో ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ శివానందం, ఉప సర్పంచ్ గోరేమీయా, పంచాయతీ కార్యదర్శి రాజేందర్ పాటిల్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశభక్తి నినాదాలతో ఉత్సాహభరితంగా సాగాయ

# దేవాలయ ప్రాంగణంలో మైనర్ బాలికపై అసభ్య ప్రవర్తన..

- నిందితుడిని అరెస్ట్ చేసిన రామచంద్రాపురం పోలీసులు..

**రామచంద్రాపురం, ఆగస్టు 15 (సిరి న్యూస్) :**

దేవాలయ ప్రాంగణంలో మైనర్ బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ఘటనలో ఓ వ్యక్తిని రామచంద్రాపురం పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఆర్సీ పురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని శ్రీనివాసనగర్ కాలనీలోని ఓ దేవాలయంలో పనిచేస్తున్న వడ్ల సాయన్న అలియాస్ శైలు (66), ఆగస్టు 13న మైనర్ బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనను గుర్తించిన కాలనీ వాసులు ఆగస్టు 14న పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు క్రైమ్ నంబర్ 505/2026 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా నిందితుడిని ఆగస్టు 15న అదుపులోకి తీసుకుని, అనంతరం రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

The imprint line should be printed legibly as Printed by Published by BADHE JAYASHREE on behalf of BADHE JAYASHREE, printed at and published at PLOT NO. 104, KAPIL KAUSALYA APARTMENT, SHILPA CERENY COUNTY VENCHER, POTHIREDDYPALLY, editor BADHE JAYASHREE.

# స్వాతంత్ర్య దినోత్సవం రోజు అరెస్టులు

- ఇది ఒక చీకటి రోజు గుర్తుండి పోతుంది
- సీఎం పర్యటనకు మాకు ఎలాంటి సంబంధం లేదు
- ప్రజాప్రతినిధులను అరెస్టు చేయడం పిరికిపంద చర్య
- మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ ఆగ్రహం

6




www.siridaily.com

RNI TG TEL/ 26/A0381

# సిరి

People's Voice వార్తపత్రిక

ఆదివారం
ఆగస్టు-16-2026

సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 216

MEDAK, SANGAREDDY, SIDDIPET

పేజీలు : 5


# రేషన్ కార్డు పేదల ఆకలి తీర్చే ఆత్మగౌరవం

పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





3

సంగారెడ్డి, ఆగస్టు 15: స్మార్ట్ రేషన్ కార్డు కేవలం ఒక కాగితం కాదని, పేదల ఆకలి తీర్చే ఆత్మగౌరవానికి ప్రతీక అని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం సంగారెడ్డి లోని అంబేద్కర్ స్టేడియం గ్రౌండ్స్ లో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొని లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు నిత్యావసర సరుకులు అందించేందుకు రేషన్ షాపులను ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఏ ఒక్క పేదవాడు ఆకలితో అలమటించకూడదన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.









## జగ్గారెడ్డి లాంటి నాయకుడు రూ.1000 కోట్లు ఖర్చుపెట్టినా దొరకడు!



### తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లోనే నంబర్ వన్ లీడర్

- జగ్గారెడ్డి నిఖార్సయిన ప్రజా నేత..
- ఆయనతో నాకు 30 ఏళ్ల ప్రాణ బంధం
- ఆయన ఎప్పుడూ ప్రజా జీవితంలోనే ఉండాలి
- రాహుల్ గాంధీ రాముడు అయితే, హనుమంతుడు జగ్గారెడ్డి
- పోటీ ఎక్కడి నుంచి అనేది స్వయంగా అధినేత రాహుల్ గాంధీ నిర్ణయిస్తారు
- గత ఎన్నికల్లో ఓడగొట్టుకున్న దురదృష్టవంతులు మీరు
- జగ్గారెడ్డికి భవిష్యత్తులో కీలక స్థానం ఇస్తాం
- కాపాడుకోవాల్సిన గురుతర బాధ్యత సంగారెడ్డి ప్రజలదే
- సంగారెడ్డి సభలో సీఎం రేవంత్ రెడ్డి

2

(ప్రత్యేక ప్రతినిధి-సిరి న్యూస్): స్వాతంత్ర్య దినోత్సవం పండుగ రోజున ఇంతటి భారీ బహిరంగ సభను మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పర్యవేక్షణలో అత్యంత వైభవంగా జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. సభ నిర్వహణ, పక్కా ప్రణాళికతో కూడిన జన సమీకరణ, ఘనమైన ఏర్పాట్లను చూసి సీఎం ఫిదా అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జగ్గారెడ్డికి నాకు గత 30 ఏళ్ల నుంచి మంచి అనుబంధం, స్నేహం ఉందని చెప్పారు. రూ.1000 కోట్లు ఖర్చు పెట్టినా జగ్గారెడ్డి లాంటి నిఖార్సయిన నాయకుడు, ప్రజల మనిషి దొరకడని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లోనే జగ్గారెడ్డి నంబర్ వన్ నాయకుడని, ఆయన నిరంతరం ప్రజాక్షేత్రంలోనే ఉండాలని సీఎం ఆకాంక్షించారు.

## అన్నీ 420 మాటలే!

### స్వాతంత్ర్య దినోత్సవం నాడు పచ్చి అబద్ధాలు ఆడిన ఏకైక సీఎం రేవంత్ రెడ్డి

- రుణమాఫీపై సవాల్‌కు సిద్ధం.. గన్‌మెన్లు లేకుండా నీ ఊరికి వస్తా
- వంద శాతం రుణమాఫీ జరిగిందని తేలితే రాజీనామా చేస్తా
- కేసీఆర్ ప్రభుత్వం కంటే రెండేళ్లలో 15 వేల కోట్ల రైతుబంధు ఎగ్గొట్టారు
- మహాలక్ష్మి పథకం కింద ఒక్కో మహిళకు రూ. 80 వేలు బాకీ పడ్డ సర్కార్
- సంగారెడ్డిలో సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి హరీశ్ రావు ఫైర్

4



సిద్దిపేట, ఆగస్టు 15(సిరి న్యూస్): స్వాతంత్ర్య దినోత్సవం రోజున భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి కూడా మాట్లాడని విధంగా సీఎం రేవంత్ రెడ్డి అత్యంత రోత మాటలు, చిల్లర రాజకీయం మాట్లాడారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ మేనిఫెస్టోలో 420 హామీలు ఇచ్చారని, సంగారెడ్డి సభలో సీఎం కరెక్టుగా సాయంత్రం 4 గంటల 20 నిమిషాలకు ప్రసంగం ప్రారంభించి పూర్తిగా 420 మాటలే మాట్లాడారని విమర్శించారు.

## జగ్గారెడ్డి లాంటి నాయకుడు

# రూ.1000 కోట్లు ఖర్చుపెట్టినా దొరకడు!

- జగ్గారెడ్డి నిఖార్సయిన ప్రజా నేత..
- ఆయనతో నాకు 30 ఏళ్ల ప్రాణ బంధం
- ఆయన ఎప్పుడూ ప్రజా జీవితంలోనే ఉండాలి
- రాహుల్ గాంధీ రాముడు అయితే.., హనుమంతుడు జగ్గారెడ్డి
- పోటీ ఎక్కడి నుంచి అనేది స్వయంగా అధినేత రాహుల్ గాంధీ నిర్ణయిస్తారు
- గత ఎన్నికల్లో ఓడగొట్టుకున్న దురదృష్టవంతులు మీరు
- మార్కులు వేస్తే నాకంటే ఎక్కువ మార్కులు జగ్గారెడ్డికే వస్తాయి
- జగ్గారెడ్డికి భవిష్యత్తులో కీలక స్థానం ఇస్తాం
- కాపాడుకోవాల్సిన గురుతర బాధ్యత సంగారెడ్డి ప్రజలదే
- సంగారెడ్డి సభలో సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లోనే నంబర్ వన్ లీడర్**



**(ప్రత్యేక ప్రతినిధి-సిరి న్యూస్): స్వాతంత్ర్య దినోత్సవం పండుగ రోజున ఇంతటి భారీ బహిరంగ సభను మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పర్యవేక్షణలో అత్యంత వైభవంగా జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. సభ నిర్వహణ, పక్కా ప్రణాళికతో కూడిన జన సమీకరణ, ఘనమైన ఏర్పాట్లను చూసి సీఎం ఫిదా అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జగ్గారెడ్డికి నాకు గత 30 ఏళ్ల నుంచి మంచి అనుబంధం, స్నేహం ఉందని చెప్పారు. రూ. 1000 కోట్లు ఖర్చు పెట్టినా జగ్గారెడ్డి లాంటి నిఖార్సయిన నాయకుడు, ప్రజల మనిషి దొరకడని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లోనే జగ్గారెడ్డి నంబర్ వన్ నాయకుడని, ఆయన నిరంతరం ప్రజాక్షేత్రంలోనే ఉండాలని సీఎం ఆకాంక్షించారు.**

### రాహుల్ గాంధీ రాముడు.. జగ్గారెడ్డి హనుమంతుడు..

రాహుల్ గాంధీ రాముడు అయితే, ఆయనకు అత్యంత విశ్వసనీయ భక్తుడు హనుమంతుడు జగ్గారెడ్డి అని, రాముడు ఏది ఆదేశిస్తే హనుమంతుడు దాన్ని తూచా తప్పకుండా పాటించినట్లే, రాహుల్ గాంధీ మాటను జగ్గారెడ్డి శిరసావహిస్తారని కొనియాడారు. జగ్గారెడ్డి ఎక్కడి నుంచి పోటీ చేయాలనేది రాహుల్ గాంధీ స్వయంగా డిసైడ్ చేస్తారని, నాకంటే ఎక్కువగా ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండే జగ్గారెడ్డిని గత ఎన్నికల్లో ఓడగొట్టుకున్న దురదృష్టవంతులు మీరేనని, అదే సమయంలో ఆయనలాంటి నిఖార్సయిన నాయకుడు మీ మధ్య ఉన్నందుకు అదృష్టవంతులు కూడా మీరేనని వ్యాఖ్యానించారు. కర్ణాటకలో బోసు రాజును ముందు మంత్రిని చేసి ఆ తర్వాత ఎమ్మెల్సీ ఇచ్చారని గుర్తుచేశారు. జగ్గారెడ్డి విషయంలో రాబోయే రోజుల్లో ఏం జరుగుతుందో తనకు కూడా తెలియదని, అంతా రాహుల్ గాంధీ నిర్ణయిస్తారని చెప్పారు. నేను పోటీ చేయను అని ఇంకోసారి అనవద్దని జగ్గన్నకు విజ్ఞప్తి చేశారు.

### పోటీ చేయనంటే తాళం వేయండి...

ఒకవేళ జగ్గారెడ్డి గనుక ప్రత్యక్ష రాజకీయాల్లో నిలబడను అని చెబితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకునేది లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.



జగ్గారెడ్డి రాబోయే రోజుల్లో ఎక్కడి నుంచి పోటీ చేయాలనేది స్వయంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిర్ణయిస్తారని వెల్లడించారు. ఒకవేళ ఇంకోసారి పోటీ చేయనని జగ్గారెడ్డి గనుక మీతో అంటే, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయనను వారం రోజుల పాటు ఇంట్లో పెట్టి బయటకు రాకుండా తాళం వేయాలని నవ్వుతూ సరదాగా వ్యాఖ్యానించారు. ప్రజా మేలు కోరుకునే ఇలాంటి నాయకుడిని ప్రజా జీవితంలో ఉంచితేనే ప్రజలకు, మన ప్రాంతానికి ఎంతో గౌరవం వస్తుందన్నారు.



### నాకంటే ఎక్కువ మార్కులు జగ్గారెడ్డికే వస్తాయి..

జగ్గారెడ్డి ప్రజా సేవపై ముఖ్యమంత్రి ప్రశంసల వర్షం కురిపించారు. ఇల్లు, వాకిలి, పెళ్ళాం, పిల్లల కంటే కూడా సంగారెడ్డి ప్రజలే జగ్గారెడ్డికి అత్యంత ముఖ్యమని కొనియాడారు. ప్రజల కోసం నిరంతరం తిరిగే నాయకుడికి మార్కులు వేస్తే, ముఖ్యమంత్రినైన నాకంటే ఎక్కువ మార్కులు జగ్గారెడ్డికే వస్తాయని రేవంత్ రెడ్డి ఓపెన్‌గా ప్రకటించారు. తాను కుటుంబం, తమ్ముళ్లు, భార్యాపిల్లలను చూసుకుంటూ రాజకీయం చేస్తానని, కానీ జగ్గారెడ్డి మాత్రం సర్వస్వం వదిలేసి రాత్రింబవళ్లు ప్రజల కోసమే పనిచేస్తున్నాడని తెలిపారు. అలాంటి నాయకుడిని జాగ్రత్తగా చూసుకోవాల్సిన బాధ్యత సంగారెడ్డి ప్రజలపైనే ఉందని సీఎం స్పష్టం చేశారు.

### జగ్గారెడ్డిని కాపాడుకునే బాధ్యత మీదే

జగ్గారెడ్డిని కాపాడుకునే గురుతరమైన బరువును సంగారెడ్డి ప్రజల మీద పెట్టి వెళ్తున్నానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సభకు హాజరైన వేలాది మంది ప్రజలను ఉద్దేశించి.. 'మీరంతా నాకు మాటిస్తారు కదా, జగ్గారెడ్డిని కాపాడుకునే వారు అందరూ చేతులు పైకి ఎత్తి నాకు మాట ఇవ్వండి' అని వేదికపై నుంచి నేరుగా కోరడంతో ప్రజలంతా చేతులెత్తి సమ్మతి తెలిపారు. ప్రజా సేవకే అంకితమైన నాయకుడిని కాపాడుకుంటే ప్రాంతానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని, జగ్గారెడ్డిని గుండెల్లో పెట్టుకోవాల్సిన బాధ్యత స్థానికులదేనని పునరుద్ఘాటించారు.

### భవిష్యత్తులో జగ్గారెడ్డికి కీలక స్థానం..

పార్టీలో పదవులు, పొత్తుల విషయమై సీఎం రేవంత్ స్పష్టత ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీలో అన్నకు ఇచ్చే సీటు అన్నకు ఇస్తామని, అక్కకు ఇచ్చే సీటు అక్కకు ఇస్తామని, ఇక్కడ ఎలాంటి పొత్తుల పంచాయతీ లేదని స్పష్టం చేశారు. భవిష్యత్తులో అక్కకు చైర్‌పర్సన్ ఇచ్చి సంగారెడ్డి బాధ్యతలు చూసుకుంటే, జగ్గారెడ్డికి ఇంకా ఎక్కడైనా పెద్ద బాధ్యత ఇస్తామని, ఆయనకు ప్రభుత్వంలోనూ, పార్టీలోనూ అత్యున్నత ప్రాధాన్యత ఉంటుందని హామీ ఇచ్చారు. జగ్గారెడ్డి గత ఎన్నికల్లో గెలిచి ఉంటే ఈ ప్రాంతానికి మరింత ఎక్కువ మేలు జరిగేదని, ప్రభుత్వంలో కీలక స్థానంలో ఉండేవారని గుర్తుచేశారు.

### సోదరుడిగా కొండంత అండగా ఉంటా..

గెలుపోటములతో సంబంధం లేకుండా నిత్యం ప్రజల మధ్యనే ఉంటున్న జగ్గారెడ్డికి ప్రజలంతా అండగా నిలబడాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఒక సోదరుడిగా తాను జగ్గారెడ్డికి అన్ని వేళలా, అన్ని విధాలా కొండంత అండగా ఉంటానని బహిరంగంగా భరోసా ఇచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవ పండుగ వాతావరణంలో జగ్గారెడ్డి ఆధ్వర్యంలో పర్యవేక్షించిన ఈ బహిరంగ సభ అత్యంత వైభవంగా దిగ్విజయం కావడంతో, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు కార్యకర్తల శ్రేణుల్లో తీవ్ర ఉత్సాహం నిండింది.

# రేషన్ కార్డు పేదల ఆకలి తీర్చే ఆత్మగౌరవం



## పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి









**సంగారెడ్డి, ఆగస్టు 15: స్మార్ట్ రేషన్ కార్డు కేవలం ఒక కాగితం కాదని, పేదల ఆకలి తీర్చే ఆత్మగౌరవానికి ప్రతీక అని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం సంగారెడ్డి లోని అంబేద్కర్ స్టేడియం గ్రౌండ్స్ లో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొని లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు నిత్యావసర సరుకులు అందించేందుకు రేషన్ షాపులను ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఏ ఒక్క పేదవాడు ఆకలితో అలమటించకూడదన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.**

రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి నాణ్యమైన సన్నబియ్యం అందిస్తున్నామని తెలిపారు. సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, ఆరోగ్యశ్రీ వంటి సంక్షేమ కార్యక్రమాలపై ప్రతిపక్షాలు మాట్లాడుతున్నాయని, అయితే పేదల సంక్షేమం కోసం గతంలో వారు ఏం చేశారో ప్రజలు ఆలోచించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కరెంటు ఉండదని గతంలో విమర్శలు చేసిన వారు ఇప్పుడు వాస్తవాలను చూడాలని అన్నారు. రాష్ట్రంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని పేర్కొన్నారు. సన్నధాన్యం సాగును ప్రోత్సహించేందుకు క్వింటా ల్‌కు రూ.500/-బోనస్ అందిస్తున్నామని తెలిపారు. రైతు భరోసా మొత్తాన్ని పెంచి ఏడాదికి రూ.12 వేల చొప్పున అందిస్తున్నామని, ఇప్పటివరకు రూ.36 వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేశామని చెప్పారు. రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసి దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.21 వేల కోట్లు ఖర్చు చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. గత 32 నెలల్లో రైతులు పండించిన ధాన్యానికి సంబంధించి రూ.90 వేల కోట్లను రైతుల ఖాతాలకు బదిలీ చేశామని చెప్పారు. రెండున్నరేళ్లలో రైతుల కోసం మొత్తం రూ.1.70 లక్షల కోట్లు ఖర్చు చేశామని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు,డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరుతో గత ప్రభుత్వం ఇచ్చిన హామీలకు భిన్నంగా తమ ప్రభుత్వం రెండేళ్లలో సుమారు 7 లక్షల ఇళ్లను మంజూరు చేసిందని ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరుగుతోందని, ఇందిరమ్మ ఇల్లు లేని గ్రామం తెలంగాణలో ఉండకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఒంటరి మహిళలు, చేనేత, గీత కార్మికులకు పెన్షన్లు అందించే బాధ్యత ప్రభుత్వానిదేనని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని, అర్హత ఉన్న వారికి పెన్షన్లు అందిస్తామని చెప్పారు. రెండున్నరేళ్లలో 72 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని, మరో 10 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రతి ఆరు నెలలకు ఉద్యోగ ఖాళీలను గుర్తించి భర్తీ చేసే వి ధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. నిరుద్యోగ యువత మాయమాటలకు లోనుకాకుండా పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. ప్రజలకు ఇచ్చి న హామీలను అమలు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమం వైపు నడిపిస్తూ ముందుకు సాగుతున్నామని ముఖ్యమంత్రి అన్నారు. ప్రజల ఆశీర్వాదం తమ ప్రభుత్వానికి కొనసాగాలని కోరారు.

### ఇందిరాగాంధీకి బ్రహ్మరథం పట్టారు..

రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ మాట్లాడుతూ 1980లో మెదక్ జిల్లా ప్రజలు ఇందిరాగాంధీకి బ్రహ్మరథం పట్టారని గుర్తు చేశారు. ఇందిరాగాంధీ హయాంలోనే ఈ ప్రాంతాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు పునాది పడిందన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలు కల్పించడంలో ఇందిరాగాంధీ కీలక పాత్ర పోషించారని కొనియాడారు. మహిళా సాధికారతలో భాగంగా కోటి మంది మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. విద్య, వైద్య రంగాల్లో అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టామని అన్నారు. ఆరోగ్యశ్రీ పరిమితిని ఐదు లక్షల నుంచి పది లక్షలకు పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని చెప్పారు. సంగారెడ్డి జిల్లాలోని సింగూరు ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రిని మంత్రి కోరారు. ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి నేతృత్వంలో ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ ముం దుకు సాగిందని, ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. తెలంగాణను అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేయాలన్న దిశగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.

### తెలంగాణ చరిత్రలో ప్రత్యేకమైన రోజు...

రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆగస్టు 15 తెలంగాణ చరిత్రలో ఒక ప్రత్యేకమైన రోజుగా నిలిచిపోతుందని అన్నారు. గత ప్రభుత్వం పదేళ్లపాటు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయలేదని, ప్రస్తుత ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు రేషన్ కార్డులు అందించేందుకు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుందని తెలిపారు. రాష్ట్రంలో సుమారు 3.42 కోట్ల మంది లబ్ధిదారులకు 1.06 కోట్ల రేషన్ కార్డులు అందిస్తున్నామని చెప్పారు. రేషన్ కార్డులోని ప్రతి కుటుంబ సభ్యునికి నెలకు 6 కిలోల చొప్పున ఉచితంగా నాణ్యమైన సన్నబియ్యం అందిస్తున్నామని తెలిపారు. రేషన్ కార్డు మంజూరు ప్రక్రియ నిరంతర ప్రక్రియ అని, అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

### సన్నధాన్యానికి బోనస్ ఇస్తున్నాం...

జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నధాన్యం పండించే రైతులను ప్రోత్సహించేందుకు బోనస్ అందిస్తున్నామని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సన్నధాన్యానికి బోనస్ చెల్లిస్తూ రైతులను ఆదుకుంటున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన టెక్నాలజీ సెంటర్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టామని తెలిపారు. టామ్‌టామ్ వంటి సంస్థల ద్వారా నిరుద్యోగ యువతకు విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ సురేష్ షెట్కార్, శాసనసభ్యులు సంజీవరెడ్డి, నవీన్ యాదవ్, సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ మంత్రి ఏ. చంద్రశేఖర్, మాజీ శాసనసభ్యులు జయప్రకాశ్ రెడ్డి, నిర్మల జగ్గారెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అన్నీ 420 మాటలే!

సిద్దిపేట, ఆగస్టు 15(సిరి న్యూస్): స్వాతంత్ర్య దినోత్సవం రోజున భారత దేశంలో ఏ ముఖ్యమంత్రి కూడా మాట్లాడని విధంగా సీఎం రేవంత్ రెడ్డి అత్యంత రోత మాటలు, చిల్లర రాజకీయం మాట్లాడారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గాంధీ, పటేల్, నెహ్రూ లాంటి మహనీయులను తలచుకోవాల్సిన పవిత్రమైన రోజున రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం గురించి మాట్లాడాల్సింది పోయి రేవంత్ రెడ్డి అబద్ధాలకు తెరలేపారని మండిపడ్డారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో 420 హామీలు ఇచ్చారని, సంగారెడ్డి సభలో సీఎం కరెక్టుగా సాయంత్రం 4 గంటల 20 నిమిషాలకు ప్రసంగం ప్రారంభించి పూర్తిగా 420 మాటలే మాట్లాడారని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో ఆగస్టు 15న అభివృద్ధి, సాగునీరు, విద్యుత్ గురించి మాట్లాడేవారని, కానీ రేవంత్ మాత్రం ఒక్క అభివృద్ధి పని గురించి చెప్పకుండా నిరాశపరిచారని తెలిపారు.



## మంచినీళ్ల ప్రాజెక్టులు మూలకు..

మెదక్, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాలకు తాగునీరు అందించే సింగూరు ప్రాజెక్టును ఖాళీ చేయడం వల్ల నారాయణఖేడ్ తదితర ప్రాంతాల్లో రెండు, మూడు రోజులకు ఒకసారి కూడా నీళ్లు రాని దారుణ పరిస్థితి నెలకొందని హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో సంగారెడ్డి జిల్లా సాగునీటి కోసం ప్రారంభించిన సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టులను ఈ మూడేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా మూలకు పడేసిందని, వాటి గురించి సీఎం కనీసం ఒక్క ముక్క కూడా మాట్లాడలేదని ధ్వజమెత్తారు. జహీరాబాద్‌కు వచ్చి చెప్పిన కోతల్లో ఏ ఒక్కటైనా అమలు చేశారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో మంజూరైన మెడికల్, నర్సింగ్ కాలేజీలు, రోడ్లు తప్ప కాంగ్రెస్ వచ్చాక కొత్తగా ఒక్క కిలోమీటర్ రోడ్డు కూడా వేయలేదని ఎద్దేవా చేశారు.

- స్వాతంత్ర్య దినోత్సవం నాడు పచ్చి అబద్ధాలు ఆడిన ఏకైక సీఎం రేవంత్ రెడ్డి
- రుణమాఫీపై సవాల్‌కు సిద్ధం.. గన్‌మెన్లు లేకుండా నీ ఊరికి వస్తా
- వంద శాతం రుణమాఫీ జరిగిందని తేలితే రాజీనామా చేస్తా
- కేసీఆర్ ప్రభుత్వం కంటే రెండేళ్లలో 15 వేల కోట్ల రైతుబంధు ఎగ్గొట్టారు
- అశోక్ నగర్, దిల్ సుఖ్ నగర్, ఓయూ నిరుద్యోగుల వద్దకు వచ్చే దమ్ము ఉందా
- రెండున్నరేళ్లుగా ఫీజు రీయింబర్స్మెంట్ ఆపేశారు
- మహాలక్ష్మి పథకం కింద ఒక్కో మహిళకు రూ. 80 వేలు బాకీ పడ్డ సర్కార్
- వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంట్ లేదని లాగ్ బుక్స్ సాక్షిగా బట్టబయలు
- కాంగ్రెస్ నాయకులు రాజగోపాల్ రెడ్డి, పోచారం, నాగేందర్‌లే అవినీతిని ఎండగడుతున్నారు
- సంగారెడ్డిలో సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి హరీశ్ రావు ఫైర్

## ఉద్యోగాలు, ఫీజు రీయింబర్స్మెంట్‌పై పచ్చి అబద్ధాలు

అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వమే స్వయంగా కేవలం 16 వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చామని ఒప్పుకుంటూ, బయట సభల్లో 70 వేల ఉద్యోగాలు ఇచ్చామని రేవంత్ రెడ్డి పచ్చి అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని అశోక్ నగర్ లైబ్రరీ సాక్షిగా హామీ ఇచ్చిన రాహుల్ గాంధీ ఇప్పుడు పత్తాలేడని, దమ్ముంటే గన్‌మెన్లు లేకుండా అశోక్ నగర్, దిల్ సుఖ్ నగర్, ఓయూ దగ్గరికి నిరుద్యోగులను కలవడానికి రావాలని డిమాండ్ చేశారు. ఇక గత రెండున్నరేళ్లుగా ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకుండా 30 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేశారని, కాంగ్రెస్ పాత బకాయిలను బీఆర్ఎస్ తీర్చగా, ఈ ప్రభుత్వం రెండున్నరేళ్ల బకాయిలను ఎప్పుడు కడుతుందో చెప్పాలని నిలదీశారు.

## ఉచిత కరెంట్ దండగ..

రాష్ట్రంలో 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తున్నామని సీఎం గొప్పలు చెబుతున్నారని, కానీ రాఘవాపూర్, నర్సాపూర్, బొమ్మల రామారం సబ్ స్టేషన్లలో తాను స్వయంగా లాగ్ బుక్స్ పరిశీలిస్తే ఎక్కడా 10-11 గంటలకు మించి వ్యవసాయానికి త్రీఫేస్ కరెంట్ రావడం లేదని బట్టబయలు చేశారు. ఎరువులు దొరక్క రైతులు అరిగోస పడుతున్నారని, లక్షకు పైగా వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు పెండింగ్‌లో పడ్డాయని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లలో ప్రతి బస్తాకు 3-5 కిలోల తరుగు తీశారని ఆరోపించారు. ఇక మహాలక్ష్మి పథకం కింద ప్రతి నెలా రూ.2500 ఇస్తామని చెప్పి 32 నెలలు గడిచినా ఒక్కరికీ ఇవ్వలేదని, అంటే ప్రతి మహిళకు రేవంత్ రెడ్డి రూ.80 వేల రూపాయలు బాకీ పడ్డారని లెక్కగట్టారు.

## పరువు నష్టం దావా వేస్తా!

ఈ ప్రభుత్వంలో జరుగుతున్న దోపిడీ, కమీషన్ల గురించి కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి, సీనియర్ నేతలు పోచారం శ్రీనివాసరెడ్డి, దానం నాగేందర్ స్వయంగా బయటపెడుతున్నారని, తమ నేతల మాటలు కూడా సీఎంకు వినపడటం లేదా అని హరీశ్ రావు ప్రశ్నించారు. మైనింగ్ స్కామ్, 22ఏ, రుణమాఫీ, ఎరువులు, స్కాలర్ షిప్‌లపై నిలదీస్తుంటే తట్టుకోలేక వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారని, అలాంటి చిల్లర బెదిరింపులకు భయపడేది లేదని స్పష్టం చేశారు. తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై కచ్చితంగా పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరించారు. రేవంత్ రెడ్డికి ధైర్యం ఉంటే తక్షణమే అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేసి రుణమాఫీ, రైతుబంధు, ఉద్యోగాలపై ప్రత్యక్ష చర్చకు రావాలని, పారిపోకుండా సంవత్సరానికి కనీసం 20 రోజులు అయినా సభ నడపాలని సవాల్ విసిరారు.

## గన్‌మెన్లు లేకుండా నీ ఊరికి వస్తా.. సవాల్‌కు సిద్ధమా?

రైతుబంధు, రుణమాఫీపై సీఎం రేవంత్ రెడ్డి ఆడుతున్న నాటకాలను హరీశ్ రావు ఎండగట్టారు. రూ.2 లక్షల రుణమాఫీ చేస్తానని దేవుడి మీద ఒట్టు పెట్టి మోసం చేసిన ఘరానా మోసగాడు రేవంత్ అని నిందించారు. 'నీ ఛాలెంజ్ స్వీకరించే దమ్ము నాకుంది, గన్ మెన్లు లేకుండా నీ ఊరికి వస్తా రేవంత్ రెడ్డి! నీ ఊళ్లో అందరికీ రుణమాఫీ జరిగిందని తేలితే నేను అక్కడే రాజీనామా చేస్తా.. లేదంటే నువ్వు చేస్తావా?' అని నెరవేర్చని రుణమాఫీపై ప్రత్యక్ష సవాల్ విసిరారు. కేసీఆర్ ప్రభుత్వం 2022-23లో రూ.14,743 కోట్లు ఇస్తే, రేవంత్ రెడ్డి రెండు ఆర్థిక సంవత్సరాల్లో (24-25లో 5,557 కోట్లు, 25-26లో 11వేల కోట్లు) కలిపి ఏకంగా రూ.15వేల కోట్ల రైతుబంధు ఎగ్గొట్టారని లెక్కలతో సహా నిరూపించారు. అలాగే అసెంబ్లీలో రూ.35 వేల కోట్లు రుణమాఫీకి పెట్టామని చెప్పి, కేవలం రూ.20 వేల కోట్లు మాత్రమే ఇచ్చి రూ.15 వేల కోట్లు బొక్కేశారని ఆరోపించారు.







# అభివృద్ధి,సంక్షేమమే ప్రజాప్రభుత్వం లక్ష్యం

## జిల్లా ఇన్చార్జ్ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి

**మెదక్ఆ గష్టు,15(సిరి న్యూస్)** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జిల్లా కేంద్రంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ ప్రాంగణంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా ఇన్చార్జి మంత్రివర్యుల గడ్డం :వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా విచ్చేసీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.ముందుగా ప్రాంగణానికి చేరుకున్న గడ్డం వివేక్ వెంకటస్వామి గారికి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, ఎస్పి డివి శ్రీనివాసరావు, పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. మెదక్ నియోజ కవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు ప్రత్యేక శాలువా కప్పి ప్రజా ప్రతినిధుల సమక్షంలో మంత్రిని సన్మానించారు.అనంతరం మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో మహనీయులు చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. వారి పోరాటాలు, త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని పేర్కొన్నారు.

### ▪ సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట

ప్రజాప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలకు ప్రాధా న్యతనిస్తూ,తెలంగాణను విశ్వవేదికపై సగర్వంగా నిలబెట్టేందుకు కృషి చేస్తోందని తెలిపారు.

### ▪ భూ భారతి

భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు భూ భారతి చట్టాన్ని అమలు చేస్తున్నా మని తెలిపారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుక లకు విచ్చేసిన స్వాతంత్ర్య సమరయోధులకు, ప్రజా ప్రతినిధులకు, పురప్రముఖులకు, జిల్లా ప్రజలకు, అధి కారులకు, విద్యార్థినీ, విద్యార్థులకు, పాత్రికేయులకు నా హృదయ పూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాం క్షలు. జాతిపిత మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, సర్దార్ వల్ల భభాయ్ పటేల్ నాయకత్వంలో ఎందరో మహనీ యుల త్యాగాలతో దేశానికి స్వాతంత్ర్యం సాధించు కున్నాం. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాటాలు చేసిన తెలంగాణ వీరులకు జేజేలు పలుకుతూ, ఈ పోరాటంలో తమ ప్రాణాలు త్యాగం చేసిన తెలంగాణ అమరవీరులకు ఘనమైన నివాళులు అర్పిస్తున్నామన్నారు.

### ▪ ★విద్యుత్ శాఖ గృహజ్యోతి★

మెదక్ జిల్లాలో ఇప్పటివరకు 1 లక్ష 29 వేల 756 విద్యుత్ వినియోగదారులకు 200 యునిట్ల లోపు జీరో బిల్లు జారి చేయడం జరిగిందన్నారు. ఈ పథకం ద్వారా ప్రభుత్వం మన జిల్లాలో ఇప్పటివరకు 108 కోట్ల 80 లక్షల సబ్సిడి అందజేసింది అన్నారు. జనవరి 2024నుండి జూలై 2026 గాను 6663 బావులకు రూ. 49 కోట్ల 97 లక్షలతో విద్యుత్ కనెక్షన్లు విడుదల చేయడం జరిగింది అని వెల్లడించారు.

### ▪ వ్యవసాయ శాఖ-రైతు భరోసా

పట్టా పాస్ బుక్ కలిగి ఉన్న ప్రతి రైతుకు రైతు భరోసా పెట్టుబడి మద్దతు పథకం కింద ఎకరానికి రూ.6వేలు ఇవ్వబడుతుందన్నారు. మెదక్ జిల్లాలో వానాకాలం 2026 సంవత్సరముకు గాను మొత్తం 2,66,674 మంది రైతుల ఖాతాల్లో 222 కోట్ల 69 లక్షల రూపాయలు ఇప్పటి వరకు చేయడం జరిగిం దన్నారు.

వానాకాలం 2026 ఎల్నినో ప్రభావం వల్ల వర్షపాతం తక్కువ నమోదు అయ్యే అవకాశం ఉన్నందున తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా వరికి బదులుగా ఆరు తడి పంటలు వేయాలని సూచించింది. ఇందులో భాగంగా మెదక్ జిల్లాలో వరికి బదులుగా 28,933 ఎకరాల ఆరు తడి పంటలు కంది, మినుము, పెసర, సోయాబీన్, మక్కజొన్న, ఆముదం, కూరగాయలు, ఆయిల్ ఫామ్ మొదలైన పంటలు వేయడం జరిగింది. అని వెల్లడించారు.

### ▪ రాజీవ్ ఆరోగ్యశ్రీ

రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని 5 లక్షల రూపాయల నుంచి 10 లక్షల రూపాయలకు పెంచి అమలు చేస్తున్నాము. ఈ పథకం ద్వారా మెదక్ జిల్లాలో 39 వేల 339 మంది పేదలు చికిత్సలు పొంద గలిగారు, అందుకు గాను ప్రభుత్వం 110 కోట్ల 84 లక్షల రూపాయలు ఖర్చు చేసిందన్నారు.

### ▪ మహిళా శిశు సంక్షేమ శాఖ

మెదక్ జిల్లాలోని 1,076 అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఆరోగ్య లక్ష్మి పథకం కింద 5,633 మంది గర్భిణీలు, 3,771 మంది బాలింతలకు, అలాగే 6 నెలల నుండి 3 సంవత్సరాల లోపు 24,954 మంది పిల్లలకు టేక్ హోమ్ రేషన్ అందిస్తున్నారు. 3-6 సంవ త్సరాల వయస్సు గల 22,979 మంది పిల్లలకు రోజు వారీగా గుడ్డు, సంపూర్ణ భోజనం, స్నాక్స్ అందిస్తున్నా మని చెప్పారు.జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలకు 100% విద్యుత్, తాగునీటి సౌకర్యం కల్పించడంతో పాటు టేబుల్స్. బుక్ ర్యాక్స్, ప్రీస్కూల్ పుస్తకాలు, యూనిఫారాలు అందించారు. 3-6 సంవత్సరాల పిల్లలకు ఆటపాటలతో కూడిన ప్రీస్కూల్ విద్య అందిస్తూ అంగన్వాడీ కేంద్రాలను పూర్వ ప్రాథమిక కేంద్రాలుగా అభివృద్ధి చేశామన్నారు.

### ▪ ★పౌర సరఫరా శాఖ★ 500 రూపాయలకే వంట గ్యాస్:

మెదక్ జిల్లాలో గృహ జ్యోతి పథకం లో భాగంగా ఇప్పటి వరకు 1 లక్ష 27 వేల మంది లబ్దిదారులకు 8 లక్షల 64 వేల 388 గ్యాస్ సిలిండర్లు సప్లై చేయడం జరిగింది మరియు దీనికి గాను ఇప్పటి వరకు 26 కోట్ల 14 లక్షల రూపాయలు సబ్సిడి క్రింద ప్రభుత్వం ఖర్చుచేసినది. అని వివరించారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా జిల్లాలో 2 లక్షల 42 వేల 353 కుటుం బాలకు చౌక ధర దుకాణాల ద్వారా ఇప్పటి వరకు మూడు నెలలకు సరిపడే 15 వేల 33 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం ఉచితంగా ఒకే సారి పంపిణి చేయడం జరిగిందన్నారు. జిల్లాలో జనవరి 2025 నుండి ఇప్పటి వరకు 28 వేల 582 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగింది మరియు కార్డులలో పిల్లలను చేర్చుట తదితర మ్యుటేషన్లు వంటి 1 లక్ష 06 వేల 448 మంది కొత్త సభ్యులను రేషన్ కార్డులలో చేర్చడం జరిగినది. ఇందుకు గాను 6 వందల 38 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం రేషన్ కార్డు దారులు లబ్ది పొందుతున్నారని తెలిపారు.

### ▪ వ్యవసాయ శాఖ

యాసంగి 2025-26 సీజన్లో జిల్లాలోని రైతులంద రికీ నిర్దేశించిన మద్దతు ధర కల్పించుటకై, వరి దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 4 లక్షల 25 వేల 305 మెట్రిక్ టన్నుల వరి ధాన్యంను 1 లక్ష 344 మంది రైతుల నుండి కొనుగోలు చేసి ఇప్పటి వరకు 1 వేయి 16 కోట్ల 6 లక్షల రూపాయలు చెల్లించడం జరి గిందని వెల్లడించారు. దేశంలోనే తొలిసారిగా తెలం గాణలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ: తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే మొట్టమొదటిసారిగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతోంది. 2026 ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామ న్నారు.ఈ స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన లబ్ది దారులకు ప్రభుత్వ ప్రయోజనాలు మరింత పారదర్శ కంగా, సమర్థవంతంగా పనిచేయడంతో పాటు ప్రజా పంపిణీ వ్యవస్థలో అనేక ప్రయోజనాలు కలుగు తాయి. మెదక్ జిల్లాలో 2,41,393 మంది రేషన్ కార్డు లబ్దిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందించను న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస రావు,అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ,మెదక్ ఆర్డీవో రమాదేవి, డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్, మెదక్ మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, డీఎస్పీ ప్రసన్నకుమార్, ప్రజా ప్రతినిధులు జిల్లా అధికారులు పుర ప్రముఖులు మీడియా మిత్రులు హాజరయ్యారు.










# స్వాతంత్ర్య దినోత్సవం రోజు అరెస్టులు

- **ఇది ఒక చీకటి రోజు గుర్తుండి పోతుంది**
- **సీఎం పర్యటనకు మాకు ఎలాంటి సంబంధం లేదు**
- **ప్రజాప్రతినిధులను అరెస్టు చేయడం పిరికిపంద చర్య**
- **మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ ఆగ్రహం**

**గుమ్మడిదల, ఆగస్టు 15 (సిరి న్యూస్):** స్వాతంత్ర్య దినోత్సవం రోజున ప్రజాప్రతినిధులను అరెస్టు చేసి ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలీస్‌స్టేషన్‌లో ఉంచడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం స్వాతంత్ర్య దినోత్సవం రోజున తమను అరెస్టు చేయడం తమకు ఒక చీకటి రోజుగా మిగిలిపోయిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ స్టేషన్ వద్ద మాట్లాడుతూ ముఖ్యమంత్రి సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రారంభోత్సవాలు, అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన నేపథ్యంలో, గుమ్మడిదల మున్సిపాలిటీకి చెందిన ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రి పర్యటనను అడ్డుకునే అవకాశం ఉందన్న సమాచారంతో పోలీసులు తమను అదుపులోకి తీసుకున్నారని ఆయన తెలిపారు. అయితే ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని అడ్డుకోవాలనే ఆలోచన తమకు లేదని, ఆ కార్యక్రమంతో తమకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. తాము ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులమని, మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనుల కోసం నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించే జెండా పండుగ కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. అలాంటి సమయంలో ఎలాంటి ఆధారాలు లేకుండా ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్స్ట◌ేషనకు తరలించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి పర్యటనను అడ్డుకోవాలని తమకు నిజంగా ఉద్దేశం ఉంటే, తాము మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించే జెండా కార్యక్రమాలకు హాజరయ్యేవాళ్లం కాదని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి కార్యక్రమం జరిగే ప్రాంతానికి వెళ్లి కార్యక్రమాన్ని అడ్డుకునే ప్రయత్నం చేసేవాళ్లమని, కానీ తాము తమ మున్సిపాలిటీ పరిధిలోనే ఉండి స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాల్లో పాల్గొనాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. ప్రత్యేకంగా గుమ్మడిదల మున్సిపాలిటీకి చెందిన ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, కౌన్సిలర్లను పోలీసులు అరెస్టు చేసి వివిధ పోలీస్‌స్టేషన్లకు తరలించడం బాధాకరమన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలీస్‌స్టేషన్‌లో ఉంచడం సరైన పద్ధతి కాదని, ప్రజాప్రతినిధుల పట్ల ఇలాంటి వ్యవహారశైలిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు.

### సమాచారం ఎవరిచ్చారు?

గుమ్మడిదల మున్సిపాలిటీ నుంచి సంగారెడ్డి జిల్లా కేంద్రానికి వెళ్లి ముఖ్యమంత్రి పర్యటనను అడ్డుకుంటామని పోలీసులకు సమాచారం ఇచ్చింది ఎవరు? అలాంటి సమాచారం ఎక్కడి నుంచి వచ్చింది? తమకు ఆ కార్యక్రమంతో సంబంధం లేదని తెలిసినప్పటికీ తమను ఎందుకు అరెస్టు చేశారని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ప్రశ్నించారు. కేవలం అనుమానాల ఆధారంగా ప్రజాప్రతినిధులను అదుపులోకి తీసుకోవడం ప్రజాస్వామ్య పద్ధతి కాదన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం వంటి జాతీయ పండుగ రోజున ప్రజలతో కలిసి జాతీయ జెండా కార్యక్రమాల్లో పాల్గొనాల్సిన ప్రజాప్రతినిధులను పోలీస్‌స్టేషన్లలో నిర్బంధించడం బాధాకరమన్నారు. ఇది ఒక పిరికిపంద చర్యగా ఆయన అభివర్ణించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ ఘటనపై ఒకసారి ఆలోచించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజల కోసం పనిచేస్తున్న ప్రజాప్రతినిధులను ముందస్తుగా అరెస్టు చేయడం వల్ల ప్రభుత్వంపై ప్రజల్లో ఎలాంటి అభిప్రాయం ఏర్పడుతుందో ఆలోచించాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారం, మున్సిపాలిటీ అభివృద్ధి కోసం పనిచేస్తున్న రాజకీయ కారణాలతో అడ్డుకోవడం సరికాదన్నారు. తాము ఏ కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి వెళ్లలేదని అన్నారు. ప్రజాప్రతినిధులను, పార్టీ నాయకులను అరెస్టు చేసే ముందు వాస్తవ పరిస్థితులను తెలుసుకోవాలని, కేవలం ముందస్తు సమాచారంతో నిర్బంధించడం మానుకోవాలని ఆయన కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం, పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కౌన్సిలర్లు చక్రపాణి, రాజశేఖర్, సంజీవరెడ్డి కుమార్ గౌడ్ మురళి, పార్టీ ముఖ్య నాయకులు శ్రీనివాస్ రెడి, వెంకట్ రామ్ రెడ్డి, సూర్యనారాయణ, శేఖర్ రెడ్డి, మహేష్, ఫయాజ్ ఉన్నారు.

# గీతా స్కూల్లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**తూప్రాన్ ఆగస్టు 15 సిరి న్యూస్** తూప్రాన్ గీతా స్కూల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి.కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ బొంది రజిని రాఘవేందర్ గౌడ్ హాజరవగా పాఠశాల చైర్మన్ పి. ఉష జాతీయ జెండాను ఎగురవేశారు కరస్పాండెం ట్ పి. రామాంజనేయులు విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. విలువలతో కూడిన వ్యక్తిత్వం, జాతీయ భావాలు కలిగి యుండి తల్లిదండ్రులతొ సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరించాలని కోరారు విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఝాన్సీ లక్ష్మిబాయి పాత్రలో ఐదవ త రగతి విద్యార్థిని వినూతన తన నృత్యంతో అలరించింది ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు భరత్ డాక్టర్ మౌనిక రాఘవేందర్ గౌడ్ నారాయణ గుప్తా ప్రిన్సిపాల్ అరుణ ఇంచార్జి ప్రిన్సిపాల్ ప్రేమ్ రాజ్ వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వర్ శాంతి ఉమారాణి శ్రీనివాస్ ఉపాధ్యాయులు తల్లి దండ్రులు పాల్గొన్నారు









# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- **మున్సిపల్ కార్యాలయం వద్ద చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా.**
- **సిఐ కార్యాలయం వద్ద సైదా నాయక్**
- **గాంధీ విగ్రహం వద్ద వైస్ చైర్మన్ పోచమ్మల నవనీత గణేష్**
- **జాతీయ జెండాను ఎగురవేశారు**
- **ప్రధాన కార్యాలయాలు, పాఠశాలలు, కుల సంఘాల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ**

**రామాయంపేట,ఆగస్టు 15 (సిరి న్యూస్)** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని రామాయంపేట మండలంతో పాటు మున్సిపల్ పరిధిలోని వివిధ గ్రామాల్లో శనివారం జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ప్రధాన వీధులు, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, వివిధ సంఘాల కార్యాలయాల వద్ద జాతీయ జెండాలను ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకున్నారు. మండల రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ రజిని కుమారీ జాతీయ జెండాను ఆవిష్కరించగా, మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం వద్ద ఎంపీడీఓ జమాలోద్దీన్ జెండాను ఎగురవేశారు. రామాయంపేట మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే గాంధీ విగ్రహం వద్ద వైస్ చైర్మన్ పోచమ్మ ల గణేష్ పతాకావిష్కరణ చేశారు. పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై బాలరాజు. సిఐ కార్యాలయం వద్ద సిఐ సైదా నాయక్ జాతీయ జెండాను ఎగురవేశా రు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్, కౌన్సిలర్ లు గజవాడ నాగరాజు, దేవుని రంజిత్, పుట్టి సందీప్, రవి నాయక్, బైరం స్వప్న, శంకర్ గౌడ్, మద్దెల మాధవి, ప్రవీణ్ కుమార్, చౌదరి చరిత, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సరాపు యాదగిరి, కో ఆప్షన్ సభ్యులు దేమే యాదగిరి, పార్టీ నాయకులు చింతల స్వామి, కంభంపాటి విప్లవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే రామాయంపేట మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాలను ఆవిష్కరించి విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. విద్యార్థులు దేశభక్తి నినాదాలు చేస్తూ, దేశభక్తి గీతాలు ఆలపిస్తూ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. మండలంలోని గ్రామ పంచాయతీల వద్ద సర్పంచులు, వివిధ యువజన సంఘాల ఆధ్వర్యంలో సంఘాల అధ్యక్షులు, గ్రామాల్లోని వివిధ కుల సంఘాల కార్యాలయాల వద్ద ఆయా సంఘాల అధ్యక్షులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. గ్రామాల్లోని ప్రధాన కూడళ్లు, వీధులు జాతీయ జెండాలతో అలంకరించడంతో ఎటుచూసినా దేశభక్తి భావం వెల్లివిరిసింది. చిన్నారులు, యువత, మహిళలు, వృద్ధులు పెద్ద సంఖ్యలో వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాకు గౌరవం తెలిపారు. పలు ప్రాంతాల్లో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతాలు, ప్రసంగాలు నిర్వహించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. దేశ అభివృద్ధిలో ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని, ఐక్యత, సమగ్రతను కాపాడుతూ దేశ పురోగతికి కృషి చేయాలని మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా సూచించారు.











రామచంద్రాపురం, ఆగస్టు 15 (సిరి న్యూస్): 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రామచంద్రాపురం మండలంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలు ప్రభుత్వ కార్యాలయాలు, కాలనీలు, పాఠశాలలు, సంస్థల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. బీహెచ్ఈఎల్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వై. శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, సిఐఎస్ఎఫ్ సిబ్బంది, విద్యార్థుల మార్చ్‌పాస్ట్, ఫైర్ డ్రిల్, నైపుణ్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విశిష్ట సేవలందించిన ఉద్యోగులను సర్టిఫికెట్లు, జ్ఞాపికలతో సత్కరించారు. బీఆర్ఎస్ పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి పలు ప్రాంతాల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రామచంద్రాపురం జీహెచ్ఎంసీ కార్యాలయంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డితో కలిసి జెండా ఆవిష్కరించారు. పలు పాఠశాలలు, కాలనీలు, సొసైటీ కార్యాలయాలు, మహిమా హాస్పిటల్స్‌లో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తాజా మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ ఓల్డ్ రామచంద్రాపురంలోని పాత సీఎంసీ కార్యాలయంలో జెండా వందనంలో పాల్గొన్నారు. అనంతరం బీసీ బాలికల వసతి గృహం, ఎస్సీ బస్తీ ఎంపీపీఎస్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. తెల్లాపూర్‌లోని పటాన్‌చెరు సీఎంసీ సర్కిల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మాజీ కౌన్సిలర్ కొల్లూరి భరత్, చిలకమారి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. రామచంద్రాపురం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సరస్వతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, మహనీయుల పోరాటాలు, త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు.